


నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం





మంగళవారం 15-07-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 93 రూ॥ 6.00







# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక




మంగళవారం 15-07-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 93 రూ॥ 6.00



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136,9908658888

# కమ్మ, రెడ్డి కలిసిపోదాం..
# తెలంగాణను ఏలుదాం?




- తెలంగాణలో రాజకీయ పరిస్థితులు అనుకూలంగా మలుచుకుందాం?
- తెలంగాణలో ఆధిపత్య రాజకీయాలు సాగుతున్నాయి!
- తెలంగాణ ప్రజల దృష్టి అటువైపు వున్నప్పుడే మనం తేరుకుందాం?
- ఐక్యతగా నిలబడి సాధించుకుందాం?
- తెలంగాణలో ఏపీ సెటిలర్లు 67 లక్షలున్నట్లు అంచనా!
- హైదరాబాదులో 33 లక్షలున్నట్లు తెలుస్తోంది.
- ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ, వరంగల్ లలో 34 లక్షల మంది వున్నారు.
- 64 స్థానాలలో కీలక భూమిక పోషించొచ్చు.
- సమైక్య రాష్ట్రమే అవసరం లేదు.
- రెండు రాష్ట్రాలున్న ఇబ్బంది వచ్చేదేమీ లేదు.
- రెండు రాష్ట్రాలు మనవే కావాలి!

## ఏపీకి చెందిన నాయకుల రహస్య సమావేశాలు?

- క్రియాశీల పాత్ర పోషించే స్థాయిలో వున్నాం!
- ఇప్పటికైనా మేలుకుందాం?
- లేకుంటే ఎప్పటికైనా పరాయివాళ్లే అంటారు?
- ఇదే సరైన సమయం.. పాగా వేద్దాం?
- ఏపి రాజకీయాలనే శాసిస్తున్నాం!
- తెలంగాణ రాజకీయాలను ఎప్పటికైనా వశం చేసుకుంటాం?
- ఇప్పటి నుంచి మొదలు పెడితే ఎక్కువ కాలం కూడా పట్టదు!
- ఏపీ మీడియాను ఎగదోద్దాం?

## తెలంగాణ రాజకీయాల దృష్టి మళ్ళించి మనం బలపడదాం!

**హైదరాబాద్,నేటిధాత్రి:**

తెలంగాణ ఏ రాకీయ పరిస్దితుల్లో వుందో చెప్పడానికి కమ్మ, రెడ్డి కలిసి పోదామా? అన్న చర్చలోనే తెలిపిపోతోంది. సరిగ్గా తెలంగాణలో రాజకీయ గందరగోళం సాగుతోంది. బిఆర్‌ఎస్ మీద కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దఎత్తున కేసులు నమోదు చేసింది. అందులో ఏ ఒక్క కేసులోనైనా బిఆర్‌ఎస్ నాయకులకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చినా ఆ పార్టీకి కొంత గడ్డుకాలమే. అలాంటి పరిస్దితి వస్తే మాత్రం సీమాంధ్ర మీడియాకు సంక్రాంతి పెండుగే. తెలంగాణ విఫల రాష్ట్రమని ఎలా రుజువు చేయాలనేదానిపైనే ఆ ప్రాంత మీడియా కాచుకొని కూర్చున్నది. ఏపికి చెందిన రాజకీయాలపై కేసిఆర్ అప్పుడప్పుడు కొన్ని మాటలు చెప్పడం చూస్తూనే వుంటాం. కళ్లు మనవే, వేలు మనదే పొడిచేది మనోడే..పొడిపించే వాడు మాత్రం పక్కోడే అంటుంటారు. ఇది కొంత కాలం పోతే నిజమయ్యే అవకాశం కళ్లముందు కనిపిస్తోంది. తెలంగాణలో ఆదిపృత రాజకీయాలు, కేసిఆర్ కుటుంబంలో కలహాలు, బిసి రాజకీయంలో లుకలుకలు. ఇలా గందరగోళ రాజకీయాలున్న సమయంలోనే సీమాంధ్రకు చెందిన ప్రజల ఆలోచనలు మార్చాలి. ఏపికి చెందిన పార్టీల వైపు వారి దృష్టి మళ్లించాలి. అప్పుడు పాగా వేయడం చాల సులువు అనే ఆలోచనకు ఏపికి చెందిన రెండు కులాల నాయకులు లోతుగా ఆలోచనలు చేస్తున్నట్లు సమాచారం. తెలంగాణ మీద మళ్లీ కుట్రలు మొదలయ్యాయి. కాకపోతే సమైక్య వాదం పక్కన పెట్టి, రెండు రాష్ట్రాలను ఏలుదామన్న ఆలోచనలు మొదలయ్యాయి. రెండు రాష్ట్రాలను కలపడం ఇప్పట్లో సాధ్యం కాదు. ఆ పని చేయాలని చూస్తే మళ్లీ తెలంగాణ వాదం తెరపైకి వస్తే తట్టుకోలేం.అందవల్ల రెండు రాష్ట్రాలను తమ గుప్పిట్లో పెట్టుకుంటే చాలు. రెండు రాష్ట్రాలను ఏలితే మేలు అనే నిర్ణయానికి కొంత మంది సీమాంధ్రకు చెందిన రెండుకులాల నేతలు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. పైగా కొంత మంది ముఖ్య నాయకులు, వ్యాపార వేత్తలు కలిసి సంయుక్త సమావేశం రహస్యంగా నిర్వహించినట్లు తెలుస్తోంది. ఎక్కడా సమైక్య వాదమన్న మాట రాకుండా జాగ్రత్త పడుతూనే తెలంగాణను రాజకీయంగా వశం చేసుకోవాలన్న కుయుక్తులు పన్నుతున్నట్లు చెప్పుకుంటున్నారు. ఎంత గొప్పగా చెప్పుకున్నా, అమరావతి తోపాటు, ఏపిలో రియల్ బూమ్ కనిపించడం లేదు. అమరావతిని ఎంతగా అభివృద్ది చేయాలన్నా కాలం కలిసి రావడం లేదు. ఏళ్లుగా ఎదురుచూసి మొదలు పెట్టిన పోలవరం ఇంకో దశాబ్ధం గడిచినా పూర్తవుతుందన్న నమ్మకం లేదు. కొత్తగా సాగునీటి ప్రాజెక్టులేవైనా సరే తెలంగాణ నుంచి వ్యతిరేకత తప్పడం లేదు. అందువల్ల ఏపిలో వాతావరణ అననుకూలతలే ఎక్కువ. వ్యవసాయం, మత్స్య రంగాలు తప్ప మరో పారిశ్రామిక ప్రగతి జరిగే పరిస్దితి కనిపించడం లేదు. ఐటి రంగం కూడా విస్తరించే అవకాశాలు కనిపించడంలేదు. మరో వైపు ఏసి. సిఎం. చంద్రబాబు నాయుడు కూడా ఖజానా చూస్తే భయమేస్తుందన్నాడు. సంపద సృషించాలని వుంది. ఎవరైనా సలహాలు ఇవ్వండి అని కూడా చెప్పే పరిస్దితి వచ్చింది. కేంద్రంలో కీలక భూమిక పోషిస్తున్నా నిధుల వరద పారడం లేదు. ఏ రకంగా చూసినా ఏపిలో పెట్టుబడులు పెట్టాలన్నా ఎవరూ ముందుకు రావడంలేదు. ఇలాంటి పరిస్దితుల్లో తెలంగాణలో రాజకీయాల్లోపాగా వేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం కనిపించడం లేదన్న భావన వారిలో కనిపిస్తోంది. ఎంత లేదన్నా తెలంగాణలో 64 నియోజకవర్గాలలో గెలుపు ఓటములను ప్రభావితం చేసే స్దితిలో ఏపి నుంచి స్దిరపడిన వాళ్లు వున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎంత మంది సీమాంధ్ర మూలాలున్న వారున్నారనే లెక్కను ఆ ప్రాంతానికి చెందిన వాళ్లు ఓ సంపూర్ణ సర్వే చేసి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్, రంగారెడ్డి రెండు జిల్లాల్లో సుమారు33 లక్షల మందికి పైగా సీమాంధ్ర మూలాలున్న వాళ్లున్నారు. మిగత జిల్లాలైనా ఖమ్మం, నల్లగొండ, వరంగల్, నిజామాబాద్ జిల్లాలన్నింటిలో కలిపి 34లశ్రీల మంది సీమాంధ్రకు చెందిన వాళ్లున్నారు. ముఖ్యంగా ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో ఎక్కువ మంది వున్నారు. కుటుంబాల పరంగా చూసుకుంటే ఖమ్మం, నిజాబాబాద్ జిల్లాల్లో ఎక్కువగా వున్నారు. అందుకే ఖమ్మం జిల్లాలో తెలంగాణ వాదం వున్నప్పటికీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు ప్రజలు స్దానం కల్పించడం లేదు. సీట్లు ఇవ్వడం లేదు. గతంలో వామపక్షాలు, కాంగ్రెస్ ఎక్కువ ప్రభావం చూపేవి. తర్వాత తెలుగుదేశం వచ్చిన తర్వాత ఖమ్మంలో ఎక్కువగా వారి ప్రాభల్యం నడిచింది. ఇప్పుడు తెలుగు దేశం లేకపోవడంతో, కాంగ్రెస్‌కు ఆ ఓటు బ్యాంక్ షిఫ్ట అయ్యింది. మళ్లీ తెలుగుదేశం పురుడు పోసుకుంటే, ఆ ఓట్లన్నీ ఆ పార్టీ వైపు మళ్లించొచ్చన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. అందుకే గత రెండేళ్ల కాలంలో ఎన్టీఆర్‌కు చెందిన శత జయంతి ఉత్సవాలు హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్కో ఎక్కువగా నిర్వహిస్తూ వచ్చారు. ఎక్కడైతే ఎన్నికలను తీవ్రంగా ప్రభావితం చేసే స్ధానాలున్న చోట అవసరమైతే ఎన్నికల బరిలోకి దిగి ఓటు బ్యాంకును పదిలం చేసుకోవాలని చూస్తున్నారు. అయితే తెలంగాణలో పాగా వేయాలంటే ముందు రెండు కులాల మధ్య రాజకీయాలను పక్కన పెట్టి, పార్టీలకతీతంగా కలిసి పనిచేయాలని అనుకుంటున్నారు. కేసిఆర్ వల్ల తెలంగాణకు ఎట్టిపరిస్దితుల్లో వైసిపి రాదు. జనసేనకు పెద్దగా తెలంగాణలో స్కోప్ లేదు. ఇక మిగిలింది రెండు కులాల రాజకీయం. కొంత కాలం కలిసి పనిచేస్తే చాలు తెలంగాణలో పాగా వేయడం పెద్ద సమస్య కాదన్న సమాలోచనలు చేసినట్లు తెలిసింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో స్దిరపడిన ఏపి మూలాలున్న వారిలో ఇప్పటికీ తెలంగాణ భావన లేదు. ఎందుకంటే నలభై యాభై సంవత్సరాల క్రితం తెలంగాణకు వచ్చి స్ధిరపడినా, వారి కుటుంబ బందాలు, బాంధ్యవ్యాలు ఏపితోనే కలిసి వున్నాయి. తెలంగాణ వచ్చిన తర్వాత యువత, ఐటి రంగం విస్తరించిన తర్వాత జరిగిన వివాహాలలో రెండు ప్రాంతాల మధ్య వివాహ బందాలు కొన్ని పెరిగాయి. అది 3 నుంచి 7శాతంగా గుర్తించినట్లు తెలుస్తోంది. రెండు ప్రాంతాల మధ్య వివాహ సంబందాలు కూడా మెరుగుపడుతున్నాయి. ఈ సమయంలో సమైక్యాంధ్ర అనే నినాదం కన్నా, రెండు రాష్ట్రాలలో పాతుకపోవడమే మేలన్న అభిప్రాయం చాలా మందిలో వ్యక్తమౌతోంది. గత ఎన్నికల్లో సీమాంధ్ర మూలాలున్న వాళ్ల రెండు వర్గాలుగా విడిపోయారు. కొంత మంది కాంగ్రెస్‌కు అనుకూలంగా చేశారు. మరి కొంత మంది బిఆర్‌ఎస్‌కు అనులంగా ఓట్లు వేశారు. మెజార్టీ ప్రజలు బిఆర్‌ఎస్‌వైపే మొగ్గు చూపారు. కాంగ్రెస్‌ను నమ్మడానికి ఆసక్తి చూపలేదు. కాని ఇక్కడ నుంచి ఏపికి వెళ్లి, రెండు చోట్ల ఓట్లు వుండడంతో తెలుగుదేశాన్ని గెలిపించుకున్నారు. ఆ ఓట్లే కూటమి విజయానికి దారులువేసింది. కూటమికి ప్రతిపక్షం లేనంత మెజార్టీని కట్టబెట్టింది. తెలంగాణలో కూడా అదే జరిగితే, కాంగ్రెస్‌కు పూర్తి స్దాయి మద్దతు పలికితే బిఆర్‌ఎస్ ఉనికి లేకుండాపోయేది అన్న అభిప్రాయం వ్యక్తమైనట్లు చెప్పుకుంటున్నారు. ఎందుకంటే తెలంగాణ గ్రామీణ ప్రజలు బిఆర్‌ఎస్‌ను కాదనుకున్నారు. కాని హైదరాబాద్ ప్రజలు బిఆర్‌ఎస్‌ను గెలిపించారు. అంటే సీమాంధ్ర ప్రజలు కాంగ్రెస్ వైపు నిలుస్తారని ఏపికి చెందిన నాయకులు, పారిశ్రామిక వేత్తలు ఊహించుకున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రచారం వదిలేశారు. గత ఎన్నికల్లో ఏపికి చెందిన నాయకుల అనుచరులుపెద్దఎత్తున తెలంగాణలో ప్రచారంలోపాలుపంచుకున్నారు. ముఖ్యంగా ఖమ్మం, వరంగల్, నిజామాబాద్, నల్గొండలలో కాంగ్రెస్ నాయకులకు పనిచేశారు. కాని హైదరాబాద్‌లో అర్భన్ ప్రజలు బిఆర్‌ఎస్‌వైపు నిలుస్తారని ఊహించలేదు. ఎక్కడైతే నెగ్గుతామనుకున్నారో అక్కడ ఓడిపోయారు. ఎక్కడైతే నెగ్గలేమనుకున్నారో అక్కడ కాంగ్రెస్‌ను గెలిపించారు. ఇకపై అలాంటి తప్పు చేయొద్దు. ఈసారి ఎన్నికలో నిలిచే ప్రయత్నాలను వదలుకోవద్దని నిర్ణయం తీసుకున్నారు. ముందుగా జిహెచ్ఎంసి ఎన్నికల్లో తెలుగుదేశం తరుపున రంగంలోకి దిగితే ఓట్ల లెక్క కూడా పక్కాగా తెలుస్తుంది. అప్పుడు చాప కిందనీరులా హైదరాబాద్, రంగారెడ్డిలలో మాత్రమే ప్రచారం మూడేళ్ల ముందు నుంచే మొదలుపెట్టాలనుకుంటున్నారట. ఖమ్మం లాంటి జిల్లాల్లో ప్రత్యేకంగా శద్ధ పెట్టాల్సిన అసవరం లేదని తేలింది. హైదరాబాద్‌లోనే అసలైన దృష్టి కేంద్రీకరించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025



మంగళవారం 15-07-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 93 రూ॥ 6.00




కొత్త రేషన్ కార్డుల పంపిణీ వేళ..

## సీఎం రేవంత్ ఆసక్తికర ట్వీట్..!

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది ప్రభుత్వం. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర ట్వీట్ చేశారు సీఎం. 'సన్నబియ్యంతో తెలంగాణ పల్లెల్లోని రేషన్ షాపుల వద్ద సందడి సంతరించుకుంది. కొత్త రేషన్ కార్డుల కోసంపేదవాడి పదేళ్ల ఎదురు చూపులు నేడు ఫలించబోతున్నాయి. రాష్ట్రంలో 5.61 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు, 3.10 కోట్ల మందికి ఆహార భద్రత, ఒక్కొక్కరికి ఆరు కేజీల ఉచిత సన్నబియ్యం. ఇదీ పేదల సంక్షేమం పట్ల మా వజ్ర సంకల్పం.' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

- పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే
- కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ
- కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి
- బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం
- రైతులకు రుణమాఫీ...బోనస్ ఇచ్చిన ఘనత మాది
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం..కూలేశ్వరంగా మారింది
- ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టం లేదు
- నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ
- బీఆర్ఎస్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన సీఎం రేవంత్



**నల్గొండ,నేటిధాత్రి:** బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉ ందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే

09 లో

## రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం చిత్రీకరణ



**హైదరాబాద్,నేటిధాత్రి:** రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం-పార్ట్1' చిత్రీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని రూపొందిస్తోంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ రాష్ట్రానికి గర్వకారణం. రామోజీరావు ఫిల్మ్‌సిటీ-ని అద్భుతంగా నిర్మించారు. నేను యూని వర్సల్ స్టూడియో చూడలేదు. రామోజీ ఫిల్మ్‌సిటీ-.. దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో. ఇది తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా. శ్రీమద్భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు మూవీ టీమ్‌ను అభినందిస్తున్నా. నలభయేళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైంది. కొవిడ్ సమయంలో మళ్లీ ఆ సీరియన్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించింది. 2035లోపు తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దీనికోసం 2047 విజన్ డాక్యు మెంట్ సిద్ధం చేసుకుంటు-న్నాం. ఇందులో సినీ రంగా నికి ప్రత్యేక చాప్టర్ ఉంటు-ంది. నాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ ఎంత పాపులర్ అయిందో.. 'శ్రీమద్భాగవతం పార్ట్-1' కూడా అంత హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్లు రేవంత్‌రెడ్డి అన్నారు.







పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల

కేసీఆర్ చేసిన తప్పులను

# మాపై రుద్దుతున్నారు

- ఏపీ ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు

## కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచింది

**ఖమ్మం జిల్లా ,నేటిధాత్రి:** తమ ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని నొక్కిచెప్పారు. ఇవాళ(సోమవారం,జులై14)న కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు. గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. రైతులు పండించిన పంటకు పెట్టుబడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం: మంత్రి పొంగులేటి


రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా

- వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం



కొట్టుకుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు

## గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు



- కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం
- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి ముర్ము
- ముగిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం




10 లో

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు

## అశోకగజపతిరాజుకు చంద్రబాబు శుభాకాంక్షలు

గవర్నర్‌గా నియమించినందుకు రాష్ట్రపతి, ప్రధానిలకు కృతజ్ఞతలు



**అమరావతి, నేటిధాత్రి:** గోవా గవర్నర్‌గా నియమితులైన తెదేపా సీనియర్ నేత అశోక్ గజపతిరాజుకు ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గవర్నర్‌గా ఆయన నియామకం ఏపీ ప్రజలకు గర్వకారణమన్నారు. గవర్నర్‌గా అశోక్‌ను నియమించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అశోక్‌గజపతి విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. అలాగే అశోక్ గజపతిరాజుకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. ఆయనకు ఈ గౌరవాన్ని అందించిన రాష్ట్రపతి, ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. నిజాయతీ, నిబద్ధతతో గవర్నర్ పదవికి అశోక్ గజపతి వన్నె తెస్తారని విశ్వసిస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. స్పీకర్ అయన్నపాత్రుడు కూడా అశోక్ గజపతికి శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్‌గా తన విధుల నిర్వహణలో అశోక్ గజపతి రాజు విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో

# మరణ మృదంగం

## 20 నెలల పాలనలో 93 మంది విద్యార్థుల మృతి

- బీఆర్ఎస్ పాలనలో దేశానికి దిక్సూచి.. నేడు దిక్కు మాలిన స్థితి
- స్వయంగా మానిటర్ చేస్తానన్న సీఎం మాటలు నీటి మూటలు
- గురుకులాల దీన స్థితిపై మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం





- "హన్మకొండ ధర్మసాగర్ మండలం కరుణా పురం మహాత్మా జ్యోతి బాపూలే బాలుర గురుకుల కళాశాలలో విద్యార్థి మృతి.
- యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తుప్రాన్ పేట బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య
- నల్గొండ జిల్లా దేవరకొండ ఎస్టీ బాలికల గురుకులంలో ఫుడ్ పాయిజన్,
- 15 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలు.
- మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం బీసీ గురుకులంలో పురుగులన్నం మాకొద్దు అంటూ రోడ్డెక్కిన విద్యార్థులు."

**హైదరాబాద్,నేటిధాత్రి:** గురుకులాల్లో జరుగుతున్న మరణ మృదంగానికి ఎవరు బాధ్యులు రేవంత్ రెడ్డి? గురుకులాల ఖ్యాతి నానాటికి దిగజారుతున్నదంటే

10 లో

# కాలంకాదు.. కాంగ్రెస్ కాటేస్తోంది



- కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్రనిర్లక్ష్యం
- రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
- ఎక్స్ వేదికగా కేటీఆర్ ఘాట విమర్శలు

**హైదరాబాద్ , నేటిధాత్రి:** కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయ కుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్ష్యం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల

12 లో



## కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

- ఆమె మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి
- మండలి ఛైర్మన్ గుత్తాకు తీన్మార్ మల్లన్న వినతిపత్రం

**హైదరాబాద్, నేటిధాత్రి:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమర్థించుకున్నారు. 2017 తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఒక పుస్తకం

10 లో



# నేటిధాత్రి®

నిష్పక్షపాత వార్తల నిజరూపం

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 15-07-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 93 రూ॥ 6.00



నిష్పక్షపాత వార్తల నిజరూపం

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక





## తెలంగాణ అక్షర సైనికులకు

# ఆహ్వానం

"నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక " 20 వసంతాలు పుర్తిచేసుకొని

"21 వ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భాన"

## "నేటిధాత్రి" నియోజకవర్గ ఇన్‌చార్జీలకు ఆహ్వానం పలుకుతోంది

### నియోజకవర్గాల వివరాలు :

1. సిర్పూర్
2. చెన్నూర్
3. బెల్లంపల్లి
4. మంచిర్యాల
5. ఆసిఫాబాద్
6. ఖానాపూర్
7. అదిలాబాద్
8. బోత్
9. నిర్మల్
10. ముధోల్
11. ఆర్మూర్
12. బోధన్
13. జుక్కల్
14. బాన్సువాడ
15. ఎల్లారెడ్డి
16. కామారెడ్డి
17. నిజామాబాద్ (అర్బన్)
18. నిజామాబాద్ (రూరల్)
19. బాల్కొండ
20. కోరుట్ల
21. జగిత్యాల్
22. ధర్మపురి
23. రామగుండం
24. మంతిని
25. పెద్దపల్లి
26. కరీంనగర్
27. చొప్పదండి
28. వేములవాడ
29. సిరిసిల్ల
30. మానకొండూర్
31. హుజురాబాద్
32. హుస్నాబాద్
33. సిద్దిపేట
34. మెదక్
35. నారాయణఖేడ్
36. ఆందోల్
37. నర్సాపూర్
38. జహీరాబాద్
39. సంగారెడ్డి
40. పఠాన్ చెరువు
41. దుబ్బాక
42. గజ్వేల్
43. మేడ్చల్
44. మల్కాజ్గిరి
45. కుత్బుల్లాపూర్
46. కూకట్పల్లి
47. ఉప్పల్
48. ఇబ్రహీంపట్నం
49. ఎల్బీనగర్
50. మహేశ్వరం
51. రాజేంద్రనగర్
52. శేర్లింగంపల్లి
53. చేవెళ్ల
54. పరిగి
55. వికారాబాద్
56. తాండూర్
57. ముషీరాబాద్
58. మలక్పేట్
59. అంబర్పేట్
60. ఖైరతాబాద్
61. జూబ్లీహిల్స్
62. సనత్ నగర్
63. నాంపల్లి
64. కార్వాన్
65. గోషామహల్
66. చార్మినార్
67. చంద్రాయన్ గుట్ట
68. యాకుత్పురా
69. బహదూర్పుర
70. సికింద్రాబాద్
71. కంటోన్మెంట్
72. కొడంగల్
73. నారాయణపేట
74. మహబూబ్నగర్
75. జడ్చర్ల
76. దేవరకద్ర
77. మక్తల్
78. వనపర్తి
79. గద్వాల్
80. ఆలంపూర్
81. నాగర్ కర్నూల్
82. అచ్చంపేట
83. కల్వకుర్తి
84. షాద్నగర్
85. కొల్లాపూర్
86. దేవరకొండ
87 నాగార్జునసాగర్
88. మిర్యాలగూడ
89. హుజూర్నగర్
90. కోదాడ
91. సూర్యాపేట
92. నల్గొండ
93. మునుగోడు
94. భువనగిరి
95. నకిరేకల్
96. తుంగతుర్తి
97. ఆలేరు
98. జనగాం
99. స్టేషన్ ఘన్పూర్
100. పాలకుర్తి
101. డోర్నకల్
102. మహబూబాబాద్
103. నర్సంపేట్
104. పరకాల
105. వరంగల్ (వెస్ట్)
106. వరంగల్ (ఈస్ట్)
107. వర్ధన్నపేట
108. భూపాలపల్లి
109. ములుగు
110. పినపాక
111. ఇల్లందు
112. ఖమ్మం
113. పాలేరు
114. మధిర
115. వైరా
116. సత్తుపల్లి
117. కొత్తగూడెం
118. అశ్వరావుపేట
119. భద్రాచలం

## సంప్రదించాల్సిన చిరునామా :

"నేటిధాత్రి కార్యాలయము రోడ్ నెంబర్-3 "యుబిఐ"కాలనీ

శ్రీనివాస నిలయం 3వ అంతస్థు , బంజాహిల్స్ -హైదరాబాద్

8520007444 8297779999

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం

# జహీరాబాద్ లో యువకుడి హత్య..


▶▶మొదట మిస్సింగ్.. అనంతరం హత్య.
▶▶శోకసంద్రంలో కుటుంబ సభ్యులు


**జహీరాబాద్ నేటిధాత్రి:**
జహీరాబాద్ పట్టణ పరిధిలోని ఫైజ్ నగర్కు చెందిన ఓ యువకుడు హత్యకు గురయ్యాడు. హ త్యకు గురైన వ్యక్తి మొహమ్మద్ తాజోద్దీన్ (22)గా గురించారు. పట్టణ పరిధి అల్లానా రోడ్డులో గల రహమత్ నగర్ ప్రాంతంలో ఆయన మృతదేహం లభిం చింది. నిన్న నమాజ్ కోసం వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి బయలుదేరిన యువకుడు రాత్రి వరకు రాలేదు. జామ మసీదు వద్ద ఆయన బైక్ ను రికవరీ చేశారు. ఇవాళ ఓ పాడు బావిలో మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అక్కడకు చేరుకొని పరిశీలించగా మృత దేహం మీద గాయాలున్నందున కసితీరా పొడిచి హత్య చేసి అక్కడి నుంచి పరారై నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇదిలా ఉండగా హత్య ఎవరు, ఎందుకు చేశారనేది తెలియాల్సి ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# చెక్కులు ఇప్పించేందుకు... రూ.30 లక్షల కమీషన్!

- అసైన్డు భూమికి పరిహారం రాదంటూ తిరకాసు పెట్టిన అధికారులు
- ఆందోళనతో నెలల తరబడి కార్యాలయాల చుట్టూ బాధితుల ప్రదక్షిణలు
- ఇదే అదనుగా యంత్రాంగం సహకారంతో రంగంలోకి దిగిన దళారులు
- అంతా తాము చూసుకుంటామని ఇద్దరు రైతులతో బేరసారాలు
- వాళ్లు చెప్పినట్లుగా తక్కువ సమయంలో చెక్కులు ఇచ్చేసిన అధికారులు
- కమీషన్ డబ్బులు ఇచ్చి. ఆధారాలతో దందాను వెలుగులోకి తెచ్చిన రైతులు
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోక ఆవేదన
- నిమ్జ్ భూసేకరణలో పెద్ద ఎత్తున సాగిన అక్రమాలకు నిదర్శనమీ ఘటన







**జహీరాబాద్, నేటిధాత్రి:**
అసైన్డు భూములున్న వారే లక్ష్యంగా అధికారు లు పెద్దయెత్తున దందా సాగించారు. రైతుల అవగాహన లేమి, ఇతరత్రా అంశాలను ఆధారం చేసుకొని రూ.కోట్లు వెనకేసుకున్నారు. దళారులను ముందు పెట్టి పని నడిపించారు. ఎకరాకు ఇంత అని రేటు పెట్టి మరీ దర్జాగా వసూళ్లకు పాల్పడ్డారు. రైతులు ఎన్ని రోజులు తిరిగినా విడుదల కాని చెక్కులు, దళారుల సాయం తీసుకుంటే రోజుల వ్యవధిలోనే చేతికందాయి. యంత్రాంగం, గ్రామాల్లోని దళారులు కలిసి సాగించిన కమీషన్ల దందాకు ఈ ఘటనే నిదర్శనం.

## తిరిగి తిరిగి అలసిపోయారు!

న్యాల్ కల్ మండలం గణేష్ పూర్ గ్రామానికి చెందిన యోహాన్, సీమన్ అన్నదమ్ములు. వారికి ఒక్కొక్కరికి 4.19 ఎకరాల భూమి ఉంది. నిమ్జ్ కోసం ఈ భూములను సేకరించారు. అయితే ఈ భూములకు పరిహారం రాదని, కొన్ని రకాల కారణాలతో చెక్కులు ఇవ్వడం కుదరదని అధికారులు చెప్పారు. దీంతో అన్నదమ్ములిద్ద రూ ఆందోళన చెందారు. తమకు చాలా ఏళ్ల క్రితమే ప్రభుత్వం ఈ భూములను ఇచ్చిందని, పరిహారం ఇవ్వాలని విన్నవించారు. అయినా వారు పట్టించుకోలేదు. నెలల తరబడి కార్యా లయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపో యింది. ఎట్టి పరిస్థితుల్లోనూ చెక్కులు రావని అధికారులు స్పష్టం చేశారు.

## దళారులను రంగంలోకి దించారు!

న్యాయంగా యోహాన్ కు రూ.67లక్షలు, సీమన్ కు రూ.67లక్షలు వస్తాయి. కావాలనే అధికారు లు చెక్కులు ఆపేశారు. వారే హుసెల్లికి చెందిన ఒక దళారిని రంగంలోకి దించారు. అతడు వెళ్లి నేరుగా వీరిద్దరితో మాట్లాడారు. 'మీకెందుకు నేను అధికారులతో మాట్లాడుతాను. మీకు చెక్కులు ఇప్పిస్తాను. కానీ ఒక్కొక్కరు రూ.15ల క్షలు ఇవ్వాలి. లేకుంటే మీకు రూపాయి కూడా రాద'ని చెప్పుకొచ్చాడు. దీంతో భయపడిపో యిన అన్నదమ్ములు చేసేదేమీలేక సరేనన్నారు. దళారి చెప్పినట్లుగానే రోజుల వ్యవధిలోనే ఇద్దరి కీ చెక్కులు వచ్చాయి. తాము నెలలుగా తిరిగినా అందని చెక్కులు.. జెట్ స్పీడుతో వచ్చేయడంతో అన్నదమ్ములిద్దరూ అవాక్కయ్యారు.

## ఆయన చేతికే చెక్కులు!

అధికారులు ఈ చెక్కులనూ దళారి చేతికే ఇచ్చే శారు. తమకు న్యాయంగా రావాల్సిన పరిహారం విషయంలో ఇంత పెద్దయెత్తున దందా నడవడం తో సీమెన్ నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆధారాలతో సహా ఈ బాగోతాన్ని బట్టబయలు చేసేందుకు ప్రయత్నించారు. 'దళారి చేతికే రూ.67లక్షల విలువైన చెక్కు ఇచ్చారు. ఆయన నన్ను నేరుగా బ్యాంకుకు తీసుకెళ్లాడు. అక్కడ చెక్ డిపాజిట్ చేయించాడు. మా ఖాతాలో డబ్బు పడగానే.. రూ.15లక్షలు ఆయన ఖాతాలోకి పంపించుకున్నాడు. ఈ అంశమై చర్యలు తీసుకోండి' అంటూ హద్నూర్ పోలీస్ స్టేషన్లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. కానీ వారు పట్టించుకోలేదు. నిమ్జ్ భూసేకరణ మాటున సాగిన, సాగుతున్న దందాలకు ఇదొక ప్రత్యక్ష నిదర్శనం. ఇప్పుడు వెళ్లి అధికారులు విచారణ చేసినా. పూర్తి వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.

# ఝరాసంగం మాజీ సర్పంచ్ ను పరామర్శన ఎమ్మెల్యే



**జహీరాబాద్ నేటిధాత్రి:** ఇటీవల ఎమ్మెల్యే గారి సొంత గ్రామమైన ఝరాసంగం లో అనారోగ్యంతో బాధపడుతు కోలుకున్నా గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్,రామ్ సింగ్,కేతన్ చౌతయి, గార్ల వారి నివాసనికి చేరుకొని శాసనసభ్యులు కోనింటి మానిక్ రావు గారు,ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ డీసీఎంఎస్ శివకుమార్ గార్లు వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి త్వరగా కోవాలని కోరారు. వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్, మాజీ కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్, పట్టణ అధ్యక్షులు ఎజాస్ బాబా, మాజీ సర్పంచ్ లు పరమేశ్వర్ పటేల్,శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజ్, అమరజిత్, ప్రభు పటేల్,బస్వరాజ్ పటేల్,ఫరూక్ పటేల్, నాయకులు వెంకట్ రెడ్డి, నవాజ్ రెడ్డి, నాగేశ్వర్ సజ్జన్,సంగన్న, శివ శంకర్ పటేల్, శశి వర్ధన్ రెడ్డి, కిజర్, విజయ్ పాటిల్, మాణిక్ యాదవ్,ఎంపీ శ్రీనివాస్ పటేల్,ఎంపీ నాగన్న, సోహైల్,రమేష్,రాజు కుమార్, బాలరాజ్, విల్లాస్, అనిల్ పటేల్, కృష్ణ, విజయ్, సాయ్యేద్, శివ వైజ్యనాథ్, రామ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఫోటో భవన్ రెండవ వార్షికోత్సవం సంబరాలు



**మందమర్రి నేటిధాత్రి**
ఈరోజు మంచిర్యాల జిల్లా మందమర్రి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్. ఫోటో భవన్ రెండవ వార్షికోత్సవం స్థానిక ఫోటో భవన్లో నిర్వహించారు శ్రీ అధ్యక్షులు పసుల వెంకటస్వామి ఫోటోగ్రఫీ పితామహుడు అయినటువంటి లూయిస్ డాగురే జెండా ఎగురావేశారు అనంతరం లూయిస్ డాగురేగారి చిత్ర పటానికి పూలమాలవేసి . జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో. రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వద్దకొండ కనకయ్య గౌడ్.పట్టణ కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్. ఉపాధ్యక్షులు. లక్కిరెడ్డి అనిదర్ రెడ్డి.. ఆర్ సుజిత్ నక్క పవన్ తాళ్లపల్లి రమేష్. వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరజ్. ప్రచార కార్యదర్శులు పసుల రవి. రామసాని సురేందర్. కేశవేణి హరికృష్ణ. జూపాక చది. సర్వ సలహాదారులు నక్క తిరుపతి. ఎం వి సత్యనారాయణ. జాడి ముకుందం. మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్వాస తిరుపతి. కుటుంబ భరోసా ఇన్చార్జి నూనె సురేష్. జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు



# కొత్త కాలువ నిర్మించారు,పాత బండరాళ్లను తీయ్యడం మరిచారు



▶▶ఒకవైపు వర్షాలు, మరో వైపు నిండిన కాలువలు, పట్టించుకునే వారేరని ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు.
▶▶జరా పట్టించుకోండి సార్, దోమల బెడదతో అల్లాడుతున్నా కాలనీ వాసుల గోడు.
▶▶అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సిపియం పార్టీగా విజ్ఞప్తి.
▶▶దూలం శ్రీనివాస్ సిపిఎం మందమర్రి మండల కార్యదర్శి.

**మందమర్రి నేటిధాత్రి**మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని శ్రీ వెంకటేశ్వర టెంపుల్ ఏరియా 3వ వార్డులో ఇటీవల కొత్త కాలువ నిర్మాణం చేసిన అధికారులు, పాత కాలువకు సంబంధించిన కాంక్రీట్ మరియు రాళ్లను రోడ్డు మీదనే వదిలి మరచిపోయారు. దానితో కాలనీ వాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకట్లో బండలు తగిలి గాయలపాలవుతున్నారు. వెహికల్ పై వచ్చే వారు కొంచెం అజాగ్రత్తగా వచ్చిన పెద్దపెద్ద బండరాళ్లకు తగిలి కింద పడుతున్నారు. మరి ముఖ్యంగా చిన్నపిల్లలు ఆడుకొంటూ ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాకుం డా ఇటీవల కురిసి న వర్షాలకు కాలువలు శుభ్రం లేక, చుట్టూ పిచ్చి మొక్కలతో నిండి భయంకరంగా మారి పాములు ఇతర పురుగుబూసి కనిపించే పరిస్థితి కూడా లేదు. అంతేకాకుండా దీని వలన దోమల బెడద విపరీతంగా పెరిగాయి. కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకోని అధికారులు స్పంది ంచి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సిపియం పార్టీగా విజ్ఞప్తి చేస్తున్నాము.

# ఆశాఢ మాస బోనాల ఉత్సవాలల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



▶▶తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి,
▶▶రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి గారు,మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్.తన్వీర్

**జహీరాబాద్ నేటిధాత్రి:**
జహీరాబాద్ పట్టణంలోని గడి విధి లో జరిగిన ఆశాఢ మాస ఊరడమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి,మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్ గార్లతో కలిసి దర్శించుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్,మహిపాల్ రెడ్డి,అక్తర్ గోరి,రంగా అరుణ్,కాశీనాథ్,ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,అశ్విన్ పాటిల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి,అక్బర్,జావిద్,హాఫీజ్,జుబేర్,రాజు నాయక్,మల్లికార్జున్,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,కిరణ్ గౌడ్,జగదీశ్వర్ రెడ్డి,నథానెయల్,అక్షయ్ జాడే,విష్ణువర్ధన్ రెడ్డి,నర్సింహా యాదవ్,పాండు యాదవ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇటీవల ఎమ్మెల్యే గారి సొంత గ్రామమైన ఝరాసంగం లో అనారోగ్యంతో బాధపడుతు కోలుకున్నా గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్,రామ్ సింగ్,కేతన్ చౌతయి, గార్ల వారి నివాసనికి చేరుకొని శాసన సభ్యులు కోనింటి మానిక్ రావు గారు,ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ డీసీఎంఎస్ శివకుమార్ గార్లు వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి త్వరగా కోవాలని కోరారు. వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్, మాజీ కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్, పట్టణ అధ్యక్షులు ఎజాస్ బాబా, మాజీ సర్పంచ్ లు పరమేశ్వర్ పటేల్,శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజ్, అమరజిత్, ప్రభు పటేల్,బస్వరాజ్ పటేల్,ఫరూక్ పటేల్, నాయకులు వెంకట్ రెడ్డి, నవాజ్ రెడ్డి, నాగేశ్వర్ సజ్జన్,సంగన్న, శివ శంకర్ పటేల్, శశి వర్ధన్ రెడ్డి, కిజర్, విజయ్ పాటిల్, మాణిక్ యాదవ్,ఎంపీ శ్రీనివాస్ పటేల్,ఎంపీ నాగన్న, సోహైల్,రమేష్, రాజు కుమార్, బాలరాజ్, విల్లాస్, అనిల్ పటేల్, కృష్ణ, విజయ్, సాయ్యేద్, శివ వైజ్యనాథ్, రామ్ రెడ్డి, తదితరులు ఉన్నారు


# వర్షాలు సమృద్ధిగా పడాలని రామాలయంలో ప్రత్యేక పూజలు

- రామాలయం కమిటీ అధ్యక్షుడు తార్లపల్లి గోవర్ధన్
- ఆలయంలో వరుణ దేవుని పూజ మహోత్సవం
- గ్రామోత్సవంగా కప్పతల్లి ఆట



**గణపురం నేటిధాత్రి**
గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో వర్షాలు సమృద్ధిగా పడాలని వరుణ దేవుని పూజా కార్యక్రమం నిర్వహించాలని ఆలయ కమిటీ నిర్ణయించింది దీనిలో భాగంగా 15/07/2025. మంగళవారం ఉదయం 9 గంటలకు రామాలయంలో వరుణ దేవుని పూజా కార్యక్రమం మొదలవుతుందని. వరుణ దేవుని పూజ అనంతరం గ్రామోత్సవంగా కప్పతల్లి ఆటలతో శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి వారు పురవీధులలో ఊరేగింపుగా వస్తారని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీరామ భక్తులు ప్రజలు రైతులు మహిళలు పాల్గొనాలని తెలిపారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి పంట దిగుబడి సమృద్ధిగా రావాలని. శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్మిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ అదేవిధంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామ రైతులు భక్తులు కోరుకుంటున్నారని తెలిపారు.

# ఆషాఢమాసం బోనాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**జహీరాబాద్ నేటి ధాత్రి:** ఆషాఢమాసం బోనాల సందర్భంగా పట్టణ ంలోని వివిధ ఆలయలలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు, నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషా లతో, సుభిక్షంగా ఉండాలని ఆ తల్లిని వేడు కున్న శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంస్ చైర్మన్ శివకుమార్ మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ తాంజమ్, సినియర్ నాయకులు నామ రవికిరణ్,మాజీ పట్టణ అధ్యక్షులు యాకుబ్, విజిలిన్స్ మెంబెర్ రామకృష్ణ,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, వెంకట్, శివ ముదిరాజ్,నరేష్ రెడ్డి,మహమ్మద్ అలీ, జఫ్ఫార్, సందీప్, తదితరులు.

# సిరిసిల్ల సాహితి సమితి ఆధ్వర్యంలో దర్పణం పుస్తకం ఆవిష్కరణ

**సిరిసిల్ల, (నేటిధాత్రి)**
సిరిసిల్ల పట్టణ కేంద్రంలోనీ ఈరోజు సిరిసిల్ల సాహితి సమితి అధ్యక్షులు జానపాల శంకరయ్య, మరియు కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ ఆధ్వర్యంలో మల్లేష్ చక్రాల కోనరావుపేటకు చెందిన రచయిత (ధర్పణం)కవిత పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగినది.అధ్యక్షులు జానపాల శంకరయ్య మాట్లాడుతు..ధర్పణం పుస్తకం నేటి సమాజంలో నేటి యువతకు ఎంతగానో తొడపడుతున్నది.సాహిత్యంతో నేటి యువత సద్వినియోగం చేసు కొని సమాజం లో ఉన్న అసమానతలు తొలిగించాలి అని తెలిపారు. అలాగే బాల సాహిత్య వేత్త వాసరవేణి పర్శరాములు మాట్లాడుతు పుస్తక రచయిత తన అక్షరాలను పూల మల్లికాల కుర్చీ సమాజానికి తెలియజేస్తుంది అని తెలిపారు. మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచంధర్ మాట్లాడుతు ధర్పణం ఒక అద్భుతం పుస్తకం అని అంతేకాకుండా సమాజంలో జరిగే పరిమానాలు తెలియజేసే విధంగా ఉన్నది అని తెలిపారు. అంతేకాకుండా సిరిసిల్ల మానేరు కవులు, రచయతలకు ఒక పుట్టిన్నీళ్లు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కోడం నారాయణ, బూర దేవానందం, ఏనుగుల ఎల్లయ్య,గడ్డం పర్శరాములు,గాయకుడు సుల్తానా మల్లేష్, అంకారపు రవి, తదితరులు పాల్గొన్నారు.



నేటిధాత్రి

వరంగల్ హన్మకొండ



# న్యాల్కల్: భక్తి శ్రద్ధలతో సంకష్ట చతుర్థి పూజలు

**జహీరాబాద్ నేటిధాత్రి:**



సంకష్ట చతుర్థి పర్వదినం సందర్భంగా సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం రేజింతల్ గ్రామ శివారులో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో సోమవారం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూలమూర్తికి అభిషేకాలు, సింధూర లేపనం, అలంకరణ గావించి అష్టోత్తర శతనామ స్తోత్ర యుక్తముగా పూజలు జరిపారు. తొలి మొక్కల దేవుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.

# సన్నబియ్యం ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే

- మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా.
- దుగ్గొండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చుక్క రమేష్ గౌడ్

**నర్సంపేట, నేటిధాత్రి:**



నిరుపేదలు,సామాన్య ప్రజలు,ధనికుల ఓకె రకమైన సన్నబియ్యం తినాలనే ఉద్దేశ్యంతో దేశంలో మొదటిసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో సన్నబియ్యం పథకం ప్రారంభించారని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చుక్క రమేష్ గౌడ్ అన్నారు. ఇటీవలే నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు ఆర్డినెన్సు చేసి దేశంలో చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందపరించిన విధంగా అన్ని పథకాలు అమలు చేస్తున్నదని వాటి అమలును ప్రజల్లోకి మండల పార్టీ సహకారంతో తీసుకెళ్తానని పేర్కొన్నారు. తనకు గత 30 ఏండ్లుగా రాజకీయ అనుభవం ఉన్న నేపథ్యంలో దుగ్గొండి మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిపించుకుంటానని రమేష్ గౌడ్ హామీ ఇచ్చారు. తమపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా బాధ్యత ఇచ్చిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, సహకరించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# చెరువు, కుంటల లెక్కలు తేల్చాలి, హద్దులు నిర్ణయించాలి

- కబ్జాకు గురైనా చెరువు, కుంటలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలి
- చెరువు, కుంటల కనుమరుగుపై సంబంధిత అధికారులను బాధ్యులను చేసి చర్యలు తీసుకోవాలి
- ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య విజ్ఞప్తి



**"నేటిధాత్రి", కరీంనగర్:** రాష్ట్రంలో చెరువులు, కుంటల లెక్కలు తేల్చాలని, అక్రమణలకు గురికాకుండా వెంటనే హద్దులు నిర్ణయించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు విలాసాగరం పృథ్వీరాజ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చాలాచోట్ల చెరువులు, కుంటలు కబ్జాకు గురయ్యాయని, అక్రమణదారులు కొంతమంది రాజకీయ నాయకులు, అధికారుల అండతో నకిలీ పేపర్లు డాక్యుమెంట్లు సృష్టించి పట్టాలు పొందారని, వాటిపై బ్యాంకు లోన్లు, రైతుబంధు, రైతు భరోసా లాంటి ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందుతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఇలా కనుమరుగైన చెరువు, కుంటల లెక్కలు తీసి సంబంధిత అధికారులను బాధ్యులుగా చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. చెరువులను, కుంటలను రక్షించే బాధ్యత సంబంధిత అధికారులేనని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చెరువు, కుంటలను గుర్తించి వాటికి హద్దులను నిర్ణయించాలని ఆయన కోరారు. అక్రమణలకు గురైన చెరువు కుంటలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్రమంగా పొందిన పట్టాలను రద్దు చేయాలని, వారికి క్షేత్రస్థాయిలో సహకరించిన రెవెన్యూ శాఖ అధికారులపై, ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్ల చంద్రయ్య, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వద్దీక అనిల్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవి గౌడ్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కరీంనగర్ పట్టణ అధ్యక్షులు హరీష్, జిల్లా అధికార ప్రతినిధి నూనె శ్రీనివాస్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు అభిషేక్, జిల్లా నాయకులు మధుకర్, సామాజిక ఉద్యమకారులు కాట్నపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కందారపు కుటుంబాన్ని పరామర్శ డాక్టర్ సుద్దాల అశోక్ తేజ



**తిరుపతి, (నేటి ధాత్రి):** కందారపు మురళి కుటుంబానికి సుద్దాల అశోక్ తేజ పరామర్శ తల్లిని కోల్పోయి విషాదంలో మునిగి ఉన్న కందారపు మురళి కుటుంబాన్ని ప్రముఖ సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ ఆదివారం నాటి సాయంత్రం పరామర్శించారు. స్థానిక యశోదా నగర్ లోని కందారపు మురళి సోదరుడు కందారపు మోహన్ ఇంట్లో సుద్దాల అశోక్ తేజ కందారపు రాజమ్మ కుమారులను, కుమార్తెలు రమాదేవి, విజయలక్ష్మి, కోడళ్ళు అవనిగడ్డ పద్మజ, సుజాత అల్లుళ్ళు మల్లికార్జున రావు, ఓం ప్రకాష్ తదితరులను పరామర్శించారు. తల్లి మరణానంతరం రాజమ్మ కళ్ళు దానం చేయడం పట్ల ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు. కందారపు రాజమ్మ నిండు జీవితాన్ని పరిపూర్ణమైన జీవితాన్ని అనుభవించారని, సమాజానికి హితం చేసే బిడ్డలను కన్నారని, అమ్మ గురించి ఓ కవితను వినిపించారు. డాక్టర్ సుద్దాల అశోక్ తేజ వెంట ఆయన సుద్దాల నిర్మల, ధర్మయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులుప్రముఖ రంగస్థల కళాకారులు ధర్మయ్య, వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున తదితరులు ఉన్నారు.

# గణిత ఉపాధ్యాయుల సమావేశ కార్యక్రమం

**శాయంపేట, నేటిధాత్రి:**



శాయంపేట మండలం పెద్దకోడే పాక గ్రామంలో జిల్లా విద్యా శాఖ అధికారి హన్మకొండ ఆదేశానుసారం జిల్లా పరిషత్ పెద్దకొడేపాక పాఠశాల యందు ప్రాథమికోన్నతస్థాయి గణిత ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించబడింది. ఈ సమా వేశానికి నడికూడ శాయంపేట, పరకాల మండలాల నుండి గణిత ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కాంప్లెక్స్ సమావే శంలో భాగంగా సులభంగా గణిత బోధన విద్యార్థులకు చేరువయ్యేలా ఏ విధంగా చేయాలి, అలాగే గత నెలలో నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ ఆధారంగా విద్యార్థుల స్థాయి లను అనుసరించి బోధన ఏ విధంగా చేపట్టాలి, నిజజీవి తంలో గణిత భావనల ఉప యోగ ము,ఉపాధ్యాయులు తరగతి గదిబోధనలో భాగంగా అనుసరించిన వ్యూహాలు అలాగే నిర్వహిం చాల్సిన టీచింగ్ డైరీ, ఇయర్ ప్లాన్ యూనిట్ ప్లాన్ పీరియడ్ ప్లాన్ ల గురించి చర్చించడం జరిగింది. బోధనలో సాంకేతిక పరిజ్ఞాన్ని ఏ విధంగా ఉపయో గించుకోవాలో చర్చించడం, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యా యులు మాలోత్ సారయ్య నాయక్ మాట్లాడుతూ గణిత భావనలను విద్యార్థులకు సులువుగా పరిచయం చేయా లని, ప్రతి ఒక విద్యార్థి గణి తాన్ని తన దైనందిన జీవి తంలో అతి సులువుగా ఉపయోగించుకునేలా ఉపాధ్యాయులు విద్యార్థుల ను ఉన్నతంగా తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 28 మంది గణిత ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ లైన్ రఘు, రజినీకాంత్ ఉదయ్ సిఆర్పి వంశీ పాల్గొన్నారు.

# జమ్మికుంట రైల్వే స్టేషన్ ను సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**జమ్మికుంట: నేటిధాత్రి**



జమ్మికుంట రైల్వే స్టేషన్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సోమవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి జమ్మికుంట రైల్వే స్టేషన్ అధికారులతో మాట్లాడి రైల్వే స్టేషన్ ఉన్న సమస్యలు, ప్రయాణికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైల్వే అధికారులు చెప్పిన పలు విషయాలను, సమస్యలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్తానని గంగాడి కృష్ణారెడ్డి చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమ్మికుంట రైల్వే స్టేషన్ ప్రయాణికుల మరియు సరుకు రవాణా రాకపోకలకు ఎంతో కీలకమైందన్నారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జమ్మికుంట రైల్వే స్టేషన్ ను మరింత అభివృద్ధి చేయించాలనే లక్ష్యంతో ఉన్నారని తెలిపారు. ఆదిశగా జమ్మికుంట రైల్వే స్టేషన్ ను అమృత్ భారత్ రైల్వే స్టేషన్ లో భాగంగా ఆధునికరిం చడానికి తగిన కృషి చేస్తున్నారని తెలి పారు. జమ్మికుంట ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే విషయంలో రైల్వే పుట్ ఓవర్ బ్రిడ్జిని కొత్తపల్లి వరకు పొడిగింపు, లిఫ్ట్ సౌకర్యం, హై లెవెల్ ప్లాట్ ఫామ్ నిర్మాణం ముఖ్యమైన పలు రైళ్లు జమ్మికుంట రైల్వేస్టేషన్లో హాల్టింగ్ అయ్యే విధంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చర్యలు తీసుకున్నారని వివరించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపత్ రావు, హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, కమలాపూర్ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, రమా రెడ్డి, రాజేష్ ఠాకూర్, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, ఎదులాపురం అశోక్, బచ్చు శివన్న, మోతె స్వామి, కొండ్లె నగేష్, యాంసాని సమ్మయ్య, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, నిరుపరాణి, కేస స్వరూప, బల్సుకూరి రాజేష్, ఉడుగుల రవి, కొమ్ము అశోక్, పోడెటి అనిల్, రామస్వామి, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, ఉడుగుల మహేందర్, మురికి మహేష్, మేక సుధాకర్ రెడ్డి, చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# ఏపీ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కె. గిరిబాబు

**తిరుపతి(నేటి ధాత్రి):**



ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తిరుపతికి చెందిన సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కాళహస్తి గిరిబాబు( మనం) రెండో సారి ఎన్నికయ్యారు ఆదివారం విజయవాడలోని ఏపీడబ్ల్యూ యూ జే కార్యాలయంలో జరిగిన సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు కాళహస్తి గిరిబాబు ఉపాధ్యక్షులుగా చిత్తూరు చెందిన ఎస్ శివకుమార్ (ఆంధ్ర జ్యోతి ) సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు తిరుపతి జిల్లా ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కే రాధాకృష్ణ కార్యదర్శి ఆర్ లావణ్య కుమార్ లు. అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు...

# నిరుపేదకు రేషన్ కార్డు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యం

- ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి



**పరకాల నేటిధాత్రి**

ప్రతిఒక్క నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డు లను ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందించే పట్టణ కేంద్రంలో ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేడు రేషన్ కార్డులు పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబంలోని కొత్తగా పెళ్లైన కుటుంబాల సభ్యుల ఆధారంగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే గత ప్రభుత్వం ఎలాంటి రేషన్ కార్డులు పథకాలు అందించలేదని అసమర్థ పాలన కొనసాగించడం వల్లే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రేషన్ కార్డులు మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దిశగా కొనసాగిస్తుందని, అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వమని అన్నారు.

# స్థానిక మంజీరా విద్యాలయంలో వనమహోత్సవాన్ని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

**రామంపేట, నేటిధాత్రి**



ఈ కార్యక్రమంలో భాగంగా ఎఫ్.ఆర్.ఓ అంబర్ సింగ్ గారు, వనమహోత్సవం మరియు చెట్ల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. చెట్లు లేకపోతే మానవ మనుగడ లేదని ,చెట్లు మాత్రమే చెడును తీసుకొని మంచిని ఇస్తాయని. మానవులు వదిలేటటువంటి కార్బన్డయాక్సైడ్ ను తీసుకొని ,ఆక్సిజన్ మానవులకు ఉపయోగపడేటటువంటి ఆక్సిజన్ ఇస్తాయని ఇనుము ఎలా అయితే అయస్కాంతాన్ని ఆకర్షిస్తుందో ఆ విధంగా చెట్లు మేఘాలను ఆకర్షించే వర్షాలను కురిపింప చేస్తాయని ప్రతిరోజు మానవుడికి మూడు సిలిండర్ల ఆక్సిజన్ అవసరం ఉంటుందని ఒక సిలిండర్ విలువ 700 రూపాయలు అయినట్లయితే రోజుకి 2100 ఖర్చు అవుతుందని సంవత్సరానికి 7,66,500 అలాంటి ఆక్సిజన్ ని మనం ఉచితంగా తీసుకోగలుగుతున్నాం. అందరికీ ఆక్సిజన్ సిలిండర్ల అవసరము పడితే సిలిండర్లు దొరకక ఏ విధమైనటువంటి క్లిష్ట పరిస్థితి ఏర్పడుతుందో కరోనా సమయంలో అందరం చూసినటువంటిదే కాబట్టి చెట్లను నాటడం వాటిని సంరక్షించడం చెట్లతో పాటుగా అడవిని, జంతువులను ,నీటిని పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పడం జరిగింది. అదేవిధంగా ప్రతి విద్యార్థి అమ్మ పేరు పైన ఒక చెట్టును నాటాలని అమ్మను ఏ విధంగా చూసుకుంటారో ఆ చెట్టుని ఆ విధంగా చూసుకోవాలని విద్యార్థులకు వివరించడం జరిగింది. అమ్మ పేరు పైన చెట్టు నాటడం అనేది ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడి గారు చెప్పినటువంటి నినాదం. క్రమం తప్పకుండా మనం అందరం పాటించాలని చెప్పడం జరిగింది. మంజీరా పాఠశాలలో ఎఫ్ఆర్ఓ అంబర్ సింగ్ గారు, డిప్యూటీ%టతీశీ% శ్రీనివాస్ గారు ,గీత ,కృష్ణ గారు చెట్లను నాటడం జరిగింది .విద్యార్థుల చేత మొక్కలు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి, ప్రిన్సిపల్ సురేష్ ,అనిల్ ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# నూతన కమిటీని అభినందించిన గణపురం ఫోటోగ్రాఫర్లు

**గణపురం నేటిధాత్రి**



గణపురం మండల కేంద్రంలో జరిగిన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో 110 ఓట్లతో గెలుపొందిన అధ్యక్షులు రగోత్తం ప్రధాన కార్యదర్శిగా కనుకుల శివ, కోశాధికారిగా ఎల్లండి రాకేష్ లు ఎన్నిక కాగా వారిని గణపురం హనుమాన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మదార్, మోరే రాజు, కార్యదర్శి ఇంజపెల్లి కిరణ్, తదితరులు అభినందించారు.

# ముఖ్యమంత్రి ప్రజావాణిలో వచ్చే ప్రజల ఫిర్యాదులు అధికారులు పరిష్కరించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురబి అధికారులకు ఆదేశాలు



**వనపర్తి నేటిదాత్రి .**

ముఖ్యమంత్రి ప్రజా భవన్ లో ప్రజల నుండి వచ్చే వనపర్తి జిల్లా ప్రజల ఫిర్యాదులను వనపర్తి అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా ప్రజావావాణి లో స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు వెంటనే సమాచారం అందించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ప్రొఫెసర్స్ రిక్రూట్మెంట్ పట్ల నోటిఫికేషన్

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దివ్వెల మోహన్ దాస్

**నర్సంపేట,నేటిధాత్రి:**




నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ ప్రొఫెసర్స్ రిక్రూట్మెంట్ పట్ల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దివ్వెల మోహన్ దాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వైద్య కళాశాలలో బోధన కొరకై ప్రొఫెసర్-9 పోస్టులు, అసోసియేట్ ప్రొఫెసర్-16, అసిస్టెంట్ ప్రొఫెసర్-21, సీనియర్ రెసిడెంట్-36, పోస్టులు అలాగే ట్యూటర్స్-03 పోస్టుల కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. కాంట్రాక్ట్/గౌరవ వేతనం ప్రాతిపదికన 2026 మార్చి 31 వరకు లేదా వాస్తవ అవసరం ఆగిపోయే వరకు, ఏది ముందు అయితే దానివరకు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయన్నారు. నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలతో పాటు దాని అనుబంధ ఆసుపత్రిలో పనిచేయడానికి జీ.ఓ.ఆర్ టీ నంబర్ 1085, ఫైనాన్స్ హెచ్ఆర్ఎం (VII) నెల గత జూన్ 29 లో చూడాలని పేర్కొన్నారు. దరఖాస్తులు ఈ నెల 16 నుండి 19 మధ్యాహ్నం 2.00 గంటల వరకు స్వీకరించబడతాయని చెప్పారు. మరిన్ని సమాచారం మార్గదర్శకాలతో దరఖాస్తు కోసం, అధికారిక వెబ్సైట్ https://www.gmcnspt.com ని సందర్శించవచ్చునని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దివ్వెల మోహన్ దాస్ తెలిపారు.

# జోగంపల్లి చలివాగుప్రాజెక్టు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

**శాయంపేట నేటిధాత్రి:**



శాయంపేట మండలం జోగం పల్లి చలివాగు ప్రాజెక్టు చెరువు నీటిని దిగువన ఉన్న పంట పొలాలకు నీటిపారుదల శాఖ, ఇతర శాఖల అధికారులు మరియు కాంగ్రెస్ నేతలతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నీటిని విడుదల చేశారు. అక్కడ తూము వద్ద ఎమ్మెల్యే టెంకాయ కొట్టి, చెరువులోకి పూలు చల్లారు. అనంతరం తూము గేట్ వాల్వ్ ను తిప్పి కిందికి నీటిని వదిలారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతులకుఏకకాలం లో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. రైతులు బాగుం టేనే గ్రామాలు అభివృద్ధిచెందు తాయన్నారు. ఈ కార్యక్రమం లో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చెరువుల్లో అక్రమ మొరం తవ్వకాలు

- ముడుపులు తీసుకుంటూ అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న అధికారులు ఎవరు
- మొరం తవ్వకాల వల్ల అడుగంటి పోనున్న భూగర్భ జలాలు.
- ఎలుకటి రాజయ్య మాదిగ. ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు

**భూపాలపల్లి, నేటిధాత్రి**



టేకుమట్ల మండలంలోని చెరువుల్లో అధికారుల సహకారం తోనే అక్రమ మొరం తవ్వకాలు జరుగుతున్నాయని, ముడుపులు తీసుకుంటూ అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నారని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ని టేకుమట్ల, పంగిడిపల్లి, సోమనపల్లి గ్రామాల్లోని చెరువుల్లో గత కొన్ని రోజులుగా అక్రమంగా జేసీబీల ద్వారా మొరం తవ్వకాలు చేస్తూ కొంతమంది సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఇంత తతంగం జరుగుతున్న



అధికారులు పూర్తిగా అక్రమార్కులకు సహకారం అందిస్తున్నారని, వారి సహకారం తో యాధేచ్ఛ గా అక్రమార్కులు పగటి పూట మమ్మల్ని ఎవరేం చేయరనే విధంగా ప్రవర్తిస్తూ వందలాది ట్రిప్పుల మొ రాన్ని తరలిస్తున్నారని, ఈ మొరం తవ్వకాల దందా ఇదే విధంగా కొన సాగితే, ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగు, సాగు నీరు దొరకని పరిస్థితి దాపురిస్తుందని ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమంగా మొరం తవ్వకాలకు సహకారం అందిస్తున్న అధికారుల పైన చెరువుల్లో మొరం తవ్వకాలు చేసిన వ్యక్తుల పైన తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల రాము మాదిగ, ఆకినపెల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు..

# మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య

**జైపూర్, నేటిధాత్రి:**



మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల కేంద్రానికి చెందిన బొమ్మన సంపత్ (30) అనే వ్యక్తి మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రాజేందర్ సోమవారం తెలిపారు. జూలై 11న రాత్రి తాగిన మైకంలో పురుగుల మందు తాగినట్లు కుటుంబ సభ్యులు గమనించి చెన్నూరు ఆసుపత్రికి తరలించారు. అనంతరం కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు మృతుడికి భార్య స్వప్న, సోదరుడు రాజేందర్ ఉన్నారని తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం ఒక వరం

**శంకర్ పల్లి, నేటిధాత్రి:**



బీసీల రిజర్వేషన్ 42 శాతనికి పెంచడం బీసీ ప్రజలకి ఒక గొప్ప వరమని నవాబుపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా అత్యధికంగా ఉన్న బీసీ ప్రజల కోసం వారి యొక్క ఉద్యోగాల్లో గానీ స్థానిక సంస్థల పదవుల్లో గానీ ఉన్నత స్థానం కల్పించాలనే సదుద్దేశంతో 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు సహచర మంత్రులకు బీసీ సంక్షేమం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గడిచిన గత పది సంవత్సరాలలో ఏనాడు కూడా బి ఆర్ యస్ పార్టీ, బీసీల గురించి ఆలోచించ లేదు కదా వారికీ కనీస విలువ కూడా ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అతి కొద్ది రోజులలోనే బీసీ ల పట్ల చూపించిన గౌరవానికి ఎల్లపుడు పార్టీ కి రుణపడి ఉంటామని తెలియజేస్తూ రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు జూలకంటి శ్రీధర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా

**నేటిధాత్రి, బయ్యారం:**



మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేసిన కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులుమరియు బయ్యారం మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం డిమాండ్ చేశారు. సోమవారం న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో జి.విజయలక్ష్మి కి అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రామగిరి బిక్షం మాట్లాడుతూ, 2024 - 2025 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ కూలీలు పనులు చేసిన ఆరు వారాల డబ్బులు విడుదల చేయకుండా ప్రభుత్వం తాత్సరం చేస్తుందని అన్నారు. ఒక వారానికి 300 రూపాయలు ఆటో కిరాయి పెట్టుకొని పని ప్రదేశానికి వెళ్లి పని చేయడం జరిగిందని, ఇలా సుమారు మూడు నుంచి ఆరు వారాల వరకు పని చేసినా డబ్బులు కార్మికుల ఖాతాల్లో పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి నుండి పనిచేసిన వారికి కాకుండా మధ్యలో వచ్చిన వారికి డబ్బులు చెల్లిస్తున్నారని విమర్శించారు. కొంత మంది కార్మికులు పని చేసినా వారికి హాజరు వేయకుండా ఆబ్సెంట్ వేసారని అన్నారు. ఉపాధి హామీ పనిలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని, అధికారులకు డబ్బులు ఇస్తేనే బ్యాంకుల్లో డబ్బులు పడే విధంగా చేస్తున్నారని అనేక మంది కార్మికులు వాపోతున్నారని అన్నారు. వేసవిలో ఎర్రటి ఎండలో కష్టపడి పని చేస్తే వేతనాలు చెల్లించకుండా కాలయాపన చేయడం దుర్మార్గమని విమర్శించారు. ప్రతి సంవత్సరం ఉపాధి హామీ కూలీలకు రెండు నుండి మూడు వారాలు డబ్బులు చెల్లించకుండా ఎగవేస్తున్నారని విమర్శించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ డబ్బులు చెల్లించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉపాధి హామీ కార్మికులను సమీకరించి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్, గ్రామ నాయకులు బి రెడ్డి సంగన్న,జరిపోతుల బుచ్చయ్య, రెడ్డి మల్ల విశ్వనాథం, సోమారపు సుధాకర్, జినక లక్ష్మీనారాయణ, ఉపాధి కూలీలు జినుక రేణుక, గాజుల వెంకన్న, అబ్బురబోయిన రేణుక, విజయ, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీని అభినందించిన గణపురం ఫోటోగ్రాఫర్లు

**గణపురం నేటిధాత్రి**



గణపురం మండల కేంద్రంలో జరిగిన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో 110 ఓట్లతో గెలుపొందిన అధ్యక్షులు రగోత్తం ప్రధాన కార్యదర్శిగా కనుకుల శివ, కోశాధికారిగా ఎల్దండి రాకేష్ లు ఎన్నిక కాగా వారిని గణపురం హనుమాన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మదార్, మోరే రాజు, కార్యదర్శి ఇంజపెల్లి కిరణ్, తదితరులు అభినందించారు.

# సెక్రటరీల బాధలు వర్ణనాతీతం



**జహీరాబాద్ నేటిధాత్రి:**

జహీరాబాద్ నియోజకవర్గంలో పంచాయతీ సెక్రటరీల అవస్థలు బిల్లులు రాక, సొంత ఖర్చులతో సేవల నిర్వహణ జహీరాబాద్ నియోజకవర్గంలో పంచాయతీ సెక్రటరీలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన పని పూర్తి చేసినా ఇప్పటి వరకు బిల్లులు విడుదల కాకపోవడంతో, వారు తమ సొంత డబ్బులతోనే గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు. మండలాల్లో సాగుతున్న గ్రామ శుభ్రత, మరమ్మత్తులు, నీటి సరఫరా, ఎలక్ట్రికల్ పనులు వంటి ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాలన్నీ సెక్రటరీలే ముందుండి నిర్వహిస్తున్నారు. కానీ వాటికి రావాల్సిన నిధులు లేకపోవడంతో తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఒక పంచాయతీ సెక్రటరీ మాట్లాడుతూ – "ప్రభుత్వం నుంచి బిల్లులు రావడం లేదు. కానీ గ్రామ అభివృద్ధి ఆగిపోకుండా చూడాలి కదా అని సొంత డబ్బులతో పనిచేస్తున్నాం. వేతనం కంటే ఎక్కువ ఖర్చు అవుతోంది. అయినా సేవ చేయాలనే ధ్యేయంతో ముందుకు సాగుతున్నాం" అన్నారు. ఈ పరిస్థితులు ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యాలయాల్లో కనీస వసతులు లేక, పనుల నిర్వహణలో అనేక అవరోధాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే నిధులు విడుదల చేసి, తమ బాధలు తీర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ స్థాయిలో సేవల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న సెక్రటరీల సమస్యలు ప్రభుత్వం త్వరగా గుర్తించాలన్నది వారి ఆకాంక్ష.

# అక్రమంగా కే ఎల్ ఐ మట్టి రాళ్లు తరలింపు



**కల్వకుర్తి నేటిధాత్రి:**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోని కురుమిద్ద గ్రామ శివారులో గల కె.ఎల్.ఐ కాల్వ పక్కన ఉన్న రాళ్లను ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు బడా బాబుల అండదండలతో బయటకు టిప్పర్ల ద్వారా విక్రయించడంతో గ్రామస్తులు యువకులు టిప్పర్లను అడ్డగించి కల్వకుర్తి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో టిప్పర్లను పోలీస్ స్టేషన్ ముందు ఉంచారు కానీ సంబంధిత అధికారులు మాత్రం స్పందించలేదు గ్రామస్తులు చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడంతో మాకు ఏం తెలియదు మేము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పారు ఏది ఏమైనా సరే టిప్పర్లను సీజ్ చేయాలని గ్రామస్తులు కల్వకుర్తి ఎస్ఐ కి ఫిర్యాదు చేశారు. కే ఎల్ ఐ కాల్వ పక్కన ఉన్న రాళ్లను మట్టిని బయటికి తరలిస్తే భవిష్యత్తులో ఏమైనా వరదలు వచ్చి పంట పొలాలు గ్రామంలోని గృహాలు మునిగిపోయి నష్టం వచ్చే అవకాశం ఉంటుంది కనుక సంబంధిత అధికారులు ఇప్పటికైనా ఈ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# పంట పొలాలకు తాలిపేరు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**నేటిదాత్రి, చర్ల**

చర్ల మండలం పెదమిడిసిలేరు గ్రామంలో తాలిపేరు ప్రాజెక్టు నుంచి ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు సాగునీరు అందించడం కొరకు కాలువ గేట్లు ఎత్తి నీళ్లను విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ ప్రాజెక్ట్ 0. 5 టిఎంసి నీటిని ఉపయోగించుకుంటూ ఈ ఆయకట్టు ద్వారా చర్ల దమ్ముగూడెం మండలాల్లోని గ్రామాలకు చెందిన సుమారు 25000 ఎకరాలకు సాగునీరును అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మల్లన్నపై దాడిని ఖండిస్తున్నాం

**జహీరాబాద్ నేటిధాత్రి:**



జహీరాబాద్ నియోజకవర్గ ము. బీసీ ముద్దు బిడ్డ, రాష్టం లో బీసీ ల రాజ్యాధికారం కోసం నిరంతరం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న యం యల్ సి మల్లన్న పై న జరిగిన దాడిని జహీరాబాద్ బీసీ కుల సంఘాల ఐక్య వేదిక తీవ్రంగా ఖండించింది. ఇప్పుడిప్పుడే బీసీలు రాజకీయాలు చేస్తున్న తరుణం .రాష్టం లో ఎన్నో పార్టీలు ఉన్న ఎక్కువ శాతం ఉన్న బిసి లకు ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారు. ఓట్లన్నీ బిసిలవి సీట్లన్నీ వాళ్ళవి అయిపోతున్నాయి. బీసీల కష్టాలు తీరాలంటే బీసీ నే ముఖ్యమంత్రి ఉండాలి అయితేనే బీసీ ల కున్న అవసరాలు తీరుతాయి అనే ఉదేశ్యం తో రాష్ట్ర మంత తిరుగుతూ ఎన్నో వ్యయ ప్రాయసాలకు ఓర్చుకుంటు బిసిలను మమేకం చేస్తూ వారితో పాటు ఎస్సి, ఎస్టీ, మైనారిటీ లకు ఒక్కటి చేస్తూ రాజకీయాల్లో అందరూ క్రియ శీలంగా పాల్గొనాలి అని హిత బోధ చేస్తూ న్నా మల్లన్న పైన దాడి చేసి బిసి ఉద్దేమాని నీరు కార్చాలని చూస్తున్నారు. మల్లన్న పై దాడి కేవలం వ్యకి గతంగా కాదు? యావత్తు బిసి లపైనే దాడిగా జహీరాబాద్ బీసీ కుల సంఘాల ఐక్య వేదిక తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎవరెన్ని కుట్రలు చేసిన,ఎన్ని దాడులు చేసిన రాష్టం లో అధికారంలోకి వచ్చేది బిసి ల పార్టీనే అని బీసీ కోర్ కమిటీ సభ్యులు డా. పెద్దగొల్ల నారాయణ అన్నారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే 42 శాతం బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కలిస్తాం అంటున్నారు. 42 శాతం బిసి బిల్లుకు ఆర్డినెన్స్ పాస్ చేస్తూ బిల్ పాస్ చేయించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి కోర్ కమిటీ సభ్యులు కొండాపురం నర్సింహులు, ఇమ్రాన్ ,విశ్వనాథ యాదవ్, కోట ధనరాజ్ గౌడ్ ,మహేష్ ముదిరాజ్,దశరత్, తదితరులున్నారు.

# గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

**నేటిధాత్రి, మహబూబాబాద్గార్ల:**



బంజారాల సంస్కృతి, సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ. ఈ పండుగ బంజారాల జీవన విధానాన్ని వారి సాంస్కృతిక వారసత్వాన్ని తెలియజేస్తుంది. బంజారాల కట్టు, బొట్టు, సంస్కృతి, సాంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతికగా నిలుస్తుంది. ఒక ప్రాంత ప్రత్యేకతను అక్కడి ప్రజల జీవన విధానాన్ని పండుగలు చాటి చెబుతాయి. వారి సంస్కృతి, చారిత్రక



నేపథ్యం, వారసత్వాలకు,సంప్రదాయ, జానపద నృత్యాలు ప్రతీకగా నిలుస్తాయి. ఇలా ప్రత్యేకమైన అహార్యం, కళలు, పండుగలు తమ పూర్వీకులు ఇచ్చిన ఆస్తిగా అవి అంతరించిపోకుండా చూసుకుంటున్నారు గిరిజన ప్రజలు. తరతరాల నుండి వస్తున్న బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను రక్షించడం తీజ్ పండుగ ఉద్దేశం. తండాలో వర్షాలు బాగా కురిసి,ప్రతి తండా ప్రకృతి,పచ్చదనంతో కలకలలాడుతూ ఎల్లప్పుడూ పచ్చగా హరిత భరితంగా ఉండాలనే ఉద్దేశంతో జరుపుకుంటారు. ముఖ్యంగా పెళ్లి కాని ఆడపిల్లలు శ్రావణమాసంలో భక్తిశ్రద్ధలతో 9 రోజులు అత్యంత వైభవంగా తీజ్ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగను తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర,గోవా, కర్ణాటక, దక్షిణ భారతదేశం,ఉత్తర భారత దేశంలోని ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్,ఛత్తీస్గఢ్,రాజస్థాన్, గుజరాత్ మొదలైన రాష్ట్రాల్లో చాలా గొప్పగా జరుపుకుంటారు. వెదురు బుట్టలోనే కాకుండా మోదుగు ఆకులతో గుల్లగా చేసి అందులో మట్టిని పోసి గోధుమలను చల్లుతారు. పెళ్లి కానీ ఆడపిల్లలు ప్రతిరోజు మూడు పూటలు అందంగా ముస్తాబై వెదురు బుట్టలో ఉన్న గోధుమలకు నీళ్లు జల్లుతారు. ఆడపిల్లలు పులియాగొన్నో-పూర్ణకుంభం తలపై పెట్టుకుని బావినీళ్లు, బోరింగ్ నీళ్లు గాని,చెరువు నీళ్లు కానీ తీసుకువచ్చి తీజ్ కి పోస్తారు. గోధుమ మొలకలను తీజ్ గా పిలుస్తారు. తొమ్మిది రోజులపాటు ఎంతో నిష్టతో ఆడపిల్లలు ఉపవాసం ఉండి భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగను జరుపుతారు. పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు. ఊరి ప్రజలు ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటల సమయంలో తిజ్ వద్దకు చేరుకుంటారు. లాంబీ లాంబి ఏ లాంబడి ఏ కేరియో,దొకా కేరియే లాంబడి ఏ కెరియ, తోనకున బోరయో తీజ పావ్ లేనా, సేవా భయా బోరయో తిజ బయిరో పావ్ లేనా అంటూ పాటలు పాడుతారు. 9 రోజుల తీజ్ పండుగ సందర్భంగా ఆడపిల్లలకు కఠినమైన నియమాలు ఉంటాయి. ఉప్పు, కారం లేని భోజనం తినాలి. అత్యంత పవిత్రంగా ఉండాలి. భక్తితో దేవతలను పూజించాలి. తండా నుంచి బయటికి వెళ్లకూడదు. మాంసం నిషేధం. బావి నుంచి నీటిని తెచ్చే బిందెను నేలపై పెట్టకుండా నేరుగా పందిరిపై నీరు పోయాల్సిందే. నృత్యాలు చేసినంత సేపు బిందెను నెత్తిపై పెట్టుకుని నిలబడాల్సిందే. నానబెట్టిన శనగలను రేగి ముళ్లను గుచ్చే ఒక విలక్షణమైన ఆచారాన్ని బోరడి ఝూస్కెరో పేరుతో పిలుస్తారు. చివరి రోజు నిమజ్జనం కనుల పండువగా బంజారా వేషధారణలో నిర్వహిస్తారు. నిమజ్జన కార్యక్రమంలో తండా పెద్దలు, మహిళలు,యువతీ, యువకులు, ఉద్యోగస్తులు, పెద్ద ఎత్తున పాల్గొంటారు. తీజ్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మానిక్ రావు

**జహీరాబాద్ నేటిధాత్రి:**



కోహీర్ మాజీ ఎంపీటీసీ సంపత్ గారి పెద్దమ్మ శాంతమ్మ గారు మరణించడం జరిగింది, విషయం తెలుసుకున్న శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు గారు వారి నివాసనికి చేరుకొని, పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే గారితో పాటుగా ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,కోహీర్ మాజీ సర్పంచ్ కలీమ్, ఎస్సి సెల్ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు శివప్ప, రాజేందర్, యువ నాయకులు దీపక్ అప్పి, వాజీద్,ప్రవీణ్ మెస్సి, తదితరులు ఉన్నారు.

# చిన్నారిని ఆశీర్వాదించిన బిఆర్ఎస్ నాయకులు

**గణపురం, నేటిధాత్రి**



గణపురం మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి - శంకరయ్య మనుమరాలు, దర్శనాల నరసింహ - ప్రియంక ఏకైక కుమార్తె చిన్నారి అమూల్య నూతన వస్త్రా ఫల పుష్పలంకరణ కార్యక్రమం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వాదించిన బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహ రావు, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, యూత్ నాయకుడు గాజర్ల చింటు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో కోటి కోటి తలంబ్రాల విత్తనాలకు పూజలు

**గణపురం నేటిధాత్రి**



గణపురం భద్రాచల సీతారాముల కళ్యా ణం అంగరంగ వైభవంగా నిర్వహించే విషయం అందరికీ తెలిసిందే. 2026 శ్రీరామనవమి స్వామివారి కళ్యాణ మహోత్సవంలో వినియోగించే కోటి గోటి తలంబ్రాల తయారీకి జయశంకర్ భూపాలపల్లి జిల్లా శ్రీరామదాసు భక్త మండలి వారు ఆదివారం వేదబ్రాహ్మణుల మంత్రోచ్చారణల నడుమ వడ్ల పూజ నిర్వహించి కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. ఈ వడ్లను శ్రీమతి%డ% శ్రీ రామదాసు తిరుపత మ్మ-తిరుపతి పుణ్య దంపతులు వారి స్వంత క్షేత్రంలో పలుమార్లు పూజలు నిర్వహించి పండిస్తారు. ఇలా పండించిన వడ్లను భక్తుల సహకారంతో అత్యంత భక్తిశ్రద్ధలతో గోటితో ఒలిపించి సీతారాముల కల్యాణానికి వినియోగిస్తామని ఈ కార్యక్రమాన్ని 9 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని రామదాసు తిరుపతి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ముత్తారం, నేటిధాత్రి**



ముత్తారం మండలం పారుపల్లి గ్రామ పంచాయతీని డి ఎల్ పి ఓ కొమ్మెర సతీష్ ఎంపీడీఓ సురేష్ ఎంపీవో భాస్కర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. అపరిశుభ్ర ప్రాంతాలు, డ్రెయిన్లు, సీజనల్ జ్వరా ల గురించి ఇళ్లను విచారించడం, ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ వారితో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, శ్మశానవాటిక వినియోగం, సెగ్రిగేషన్ షెడ్ను సరిగ్గా నిర్వహించడం మరియు కంపోస్ట్ను వెంటనే తయారు చేయడం మరియు గ్రామ పంచాయతీలో అత్యుత్తమ పారిశుద్ధ్యం మరియు పచ్చదనాన్ని విఫలం లేకుండా నిర్వహించడంపై పంచాయతీ కార్యదర్శి రవీందర్ కి సూచనలు జారీ చేశారు.



నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



మంగళవారం 15-07-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 93 రూ॥ 6.00






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

# ఉత్తరాదిలో విస్తరణకు కాంగ్రెస్‌కు అడ్డంకులు

## •వివిధ రాష్ట్రాల్లో నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు భిన్నం •కేంద్ర నాయకత్వం బలహీనం •రాష్ట్రాల్లో సమస్యలను పరిష్కరించలేకపోవడం •రాజకీయాలు కెరీర్‌గా మారడం •నిబద్ధత కలిగిన నాయకులు కరవు •క్యాన్సర్‌లా మారిన గ్రూపు తగాదాలు •వెంటిలేటర్‌పై కాంగ్రెస్‌కు చికిత్స ఫలించేనా?

**హైదరాబాద్,నేటిధాత్రి:**

పార్టీల తలరాతలు మార్చే ఉత్తరప్రదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో నెలకొన్న వివిధ భౌగోళిక రాజకీయ పరిస్థితులు కాంగ్రెస్ ఎదుగుదలకు అడ్డంకులుగా వున్నాయి. కర్ణుడి చావుకు ఆరు కారణాలన్నట్టు పార్టీని అంపశయ్యమీదనే కొనసాగేలా చేస్తున్నాయి. ఉదాహరణకు హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పరిస్థితిని ఈ క్రింది విధంగా విశ్లేషించవచ్చు.

హర్యానాలో కాంగ్రెస్ పార్టీలో భూపేంద్రసింగ్ హుడా, కుమారి షెల్జా మధ్య తీవ్రస్థాయిలో వర్గ పోరు కొనసాగుతోంది. వీరిద్దరి మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో అసెంబ్లీలో ప్రతిపక్షనేతను నియమించలేని దుస్థితి నెలకొంది. అధిష్టానం కూడా వీరిద్దరినీ నియంత్రించలేక మీ తిప్పలు మీరు పడండన్న రీతిలో వ్యవహరిస్తోంది. వీరిద్దరి మధ్య నెలకొన్న వైరమే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలవడానికి ప్రధాన కారణమని పార్టీవర్గాలే బహిరంగంగా చెప్పుకుంటున్నాయి. గత పదేళ్లుగా అధికారంలో కొనసాగుతున్న బీజేపీ పట్ల సహజంగానే ప్రజల్లో వ్యతిరేకత నెలకొన్న నేపథ్యంలో, దీన్ని సానుకూలంగా మార్చుకోవడానికి బదులు వీరిద్దరు నాయకులు తమ ప్రాబల్యం నిలుపుకోవడం కోసం నిరంతర పోరు కొనసాగిస్తూ పార్టీ లో బిభేదాలను రావణకాష్టంగా మలుస్తున్నారు. దీని ఫలితంగానే రాష్ట్రంలో పునర్నిర్మాణ ప్రక్రియ కూడా అడుగు ముందుకు పడటంలేదు. రాష్ట్రంలో జిల్లాస్థాయి పార్టీ అధ్యక్షుల నియామకం చేపట్టిన తర్వాత రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక జరగడం విధాయకం. 45 రోజుల కాలంగా వివిధ జిల్లాల్లో పార్టీ అధ్యక్షుల నియామకంకోసం జరుగుతున్న ప్రయత్నాల్లో రెండు గ్రూపుల వారు ఆధితపత్యంకోసం అంటే ఎక్కుమంది జిల్లా అధ్యక్షులు తమ గ్రూపువారే వుండాలన్న ఉద్దేశంతో తీవ్రంగా పోటీపడుతున్న నేపథ్యంలో ఈ నియామకాలు ఒక కొలిక్కి రావడంలేదు. ఎవరికివారు అత్య ధికులు తమ వర్గవారిని జిల్లా అధ్యక్షులుగా నియమించేలా చూసుకుంటే, రాష్ట్ర అధ్యక్ష పదవిని తామే కైవసం చేసుకోచ్చున్నది హుడా, శైలజల వ్యూహంగా కనిపిస్తోంది. ఫలితంగా ఈ ఎన్నిక లూ ఒక కొలిక్కి రావడంలేదు. కాంగ్రెస్ అంటేనే సమస్యల కొలిమి. ఈ కొలిమిలో చలికాచుకునేది కొందరైతే, చేతులు కాల్చుకునేవారు మరికొందరు. ఇప్పటికే బలీయమైన నాయకత్వం పార్టీని వీడిపోయినప్పటికీ, ఉన్న నాయకత్వం తమ పైతరాల నాయకుల రాజకీయశైలినే అనుసరిస్తూ పార్టీకి నష్టం చేకూరుస్తున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో పార్టీ రెండు ప్రధాన గ్రూపులుగా చీలిపోవ డంతో, పునర్నిర్మాణ ప్రక్రియ ఒక ప్రహసనంగా మారింది. దీంతో ఉన్న నాయకుల్లో కాస్త నిజాయతీగా సమర్థవంతంగా పనిచేసేవారు ఎవరికివారు పక్కకు తప్పుకోవడం పార్టీకి ఆత్మహత్యా సదృశంగా మారింది. కేంద్రంలో బలీయమైన నాయకత్వం లేకపోవడం కూడా ఈ మితిమీరిన స్వే చ్ఛకు, ధిక్కారస్వరానికి ప్రధాన కారణం. కేంద్రనాయకత్వం బలంగా వుంటే రాష్ట్రంలో గ్రూపు రాజకీయాలు ఈ స్థాయికి దిగజారబోవు. అంతేకాదు ఇటువంటి ఫ్యాక్షన్ రాజకీయాలు పార్టీకి కొత్తేమీ కానప్పటికీ రావణకాష్టంలా కొనసాగుతుండటం పార్టీ పుట్టిముంచుతోంది.



### మధ్యప్రదేశ్

పార్టీలో బీజేపీ ఏజెంట్లు వున్నారంటూ సాక్షాత్తు రాహుల్ గాంధీ ప్రకటించడాన్ని బట్టి చూస్తే మధ్యప్రదేశ్‌లో పార్టీ పరిస్థితి ఎట్లావున్నదీ అర్థమవుతుంది. ముఖ్యంగా కొన్ని జిల్లాల కాంగ్రెస్ అధ్య క్షులు బీజేపీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారంటూ పార్టీలో చాలామంది నాయకులు ఎప్పటినుంచో ఆరోపిస్తున్న విషయం. కాంగ్రెస్ తరపున మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన భైరోసింగ్ తనకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌తో ప్రత్యక్ష సంబంధాలున్నాయని చెప్పుకోవడానికి ఎంతమా త్రం సంకోచించలేదు. భాజపాకు అనుకూలంగా పనిచేసే ఇటువంటి జిల్లా నాయకత్వం వల్ల నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు తమ వాణిని వినిపించలేకపోతున్నారనేది అభిప్రాయం. ఇటువంటి నాయకత్వం పనితీరు భాజపా విజయానికి దోహదం చేసేదిగా వుంటోంది తప్ప, పార్టీకి మేలు చేయడంలేదని వీరి ప్రధాన ఆరోపణ. వీటికితోడు పార్టీలు మారే సంస్కృతి విపరీతంగా పెరిగిపోవడం కూడా కార్యకర్తల్లో అయోమయాన్ని సృష్టిస్తోంది. ఇప్పుడు రాజకీయాలు సైద్ధాంతికం కంటే కెరీర్‌గా మారిన నేపథ్యంలో అసలు రాజకీయ సంస్కృతే పూర్తిగా మారిపోయింది. పార్టీలతో ప్రమేయం లేకుండా సీటుకోసం ఎంత ఖర్చుకైనా వెనుకాడని దశకు రాజకీయాలు చేరుకోవడంవర్తమాన పరిణామం! ఇది మధ్యప్రదేశ్‌కు మాత్రమే పరిమితం కాదు! ఫలితంగా గెలుపు అవకాశాలకంటే, టిక్కెట్ ఇచ్చే పార్టీకే నాయకులు ప్రాధాన్యత ఇస్తుండటంతో సిద్ధాంతాలు గాల్లో కలిసిపోయి ఏనాడో అయింది. పార్టీలో ఒక స్థాయిలో వున్న నాయకుడు మరో పార్టీకి ఏజెంట్‌గా మారి పనిచేసే దశకు మధ్యప్రదేశ్ రాజకీయాలు పరిణామం చెందాయి. అంటే వుండేది ఒక పార్టీలో పనిచేసేది మరో పార్టీకోసం! వలువలు లేని నైతిక విలువలకు ఇంతకు మించిన గొప్ప ఉదాహరణ అవసరంలేదు. ఇవన్నీ జరిగేది కేవలం 'కెరీర్'లో అభివృద్ధి కోసం తప్ప మరోటి కాదు. ఇది దిగువస్థాయి కార్యకర్తల వరకు ఇంకా చేరుకోకపోవడంతో, పై స్థాయిలో జరిగే రాజకీయ పరిణామాలు వీరికి హృదయశల్యను కలుగజేయడం వర్తమాన పరిణామం. ఈ సంస్కృతి క్షేత్రస్థాయికి పాకితే ఇక పార్టీలు కేవలం 'ఆశ్రయం' కల్పించడానికి తప్ప మరెందుకూ పనికిరావు. ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లో చేపట్టిన జిల్లా స్థాయి నాయకత్వాల మార్పుల ప్రక్రియలో బీజేపీ అనుకూల నాయకత్వాన్ని మార్చకపోవడం పార్టీ కేడర్‌ను నిరుత్సాహ పరుస్తోంది. రాబోయే కాలంలో ఇటువంటి నాయకులవల్ల పార్టీకి చెరుపే తప్ప మేలు వుండదనేది కార్యకర్తల ఆవేదన! కాంగ్రెస్ మహాసముద్ర 'హోరు'లో ఇటువంటి 'వాణు'లు వినే నాధుడే వుండడు! అంపశయ్యపై వున్నా, కాంగ్రెస్‌ను పీడిస్తున్న ఈ విషసంస్కృతి పార్టీని మరింతగా దెబ్బతీస్తోంది.




### ఉత్తరప్రదేశ్

ఉత్తరప్రదేశ్‌లో జిల్లాస్థాయి నాయకత్వాన్ని నియమించడంలో బీజేపీకంటే కాంగ్రెస్ ఎంతో ముందుంది. ఇటీవల విజయవంతంగా ఈ ప్రక్రియ పూర్తిచేయడం దిగుస్థాయి కేడర్‌లో ఆనందోత్సాహాలు నింపుతున్న మాట వాస్తవం. ముఖ్యంగా 2027 అసెంబ్లీ ఎన్నికల నాటికి సమాజ్‌వాదీ పార్టీతో కాంగ్రెస్ కూటమి కొనసాగుతున్న నేపథ్యంలో ఈ నియామక ప్రక్రియ పూర్తికావడం గమ నార్హం. అయితే బూత్, మండల, బ్లాక్ స్థాయిల్లో ఇంకా పార్టీ నాయకులను ఎన్నిక ప్రక్రియ ఇంకా మొదలు కాలేదు. ఇదిలావుండగా పార్టీ ప్రక్షాళన నేపథ్యంలో సమాజ్‌వాదీ పార్టీతో సంబంధాలను తెగదెంపులు చేసుకోవాలనేది పార్టీ కేడర్ ప్రధానంగా కోరుతున్న అంశం. ఈ పొత్తువల్ల వున్న ఓటుబ్యాంక్‌ను నష్టపోవడమే కాదు, సమాజ్‌వాదీ పార్టీ తాము కోరుకున్న, తగినన్ని సీట్లు కేటాయించకపోవడం పార్టీ అభివృద్ధికి తీవ్ర నష్టాన్ని కలుగజేస్తున్నదని వారు గట్టిగా విశ్వసిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా యు.పి. పార్టీ అధ్యక్షుడు అజయ్ రాయ్, కాంగ్రెస్ సొంతంగా పోటీచేయాలని గట్టిగా కోరారు. కానీ అధిష్టానం ఆయన సలహాను పట్టించుకోలేదు. అయితే ఎస్.పి.తో జట్టుకట్టడం వల్ల పార్టీ ఆరు లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించగలిగింది. 2014 నుంచి ఇది పార్టీకి మంచి స్కోరుగానే చెప్పాలి. ఇక 2024 ఉపఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ కాంగ్రెస్‌కు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా, తానే అన్ని స్థానాలకు పోటీచేసింది. ఈ ఎన్నికల్లో తాను మునగడమే కాదు, కాంగ్రెస్‌కు అవకాశం లేకుండా చేసింది. ఈ నేపథ్యంలోనే ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌లో ప్రక్షాళన కార్యక్రమం చేపట్టాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు పార్టీకి ఒక రూపు ఏర్పడుతున్న సమయంలో, కాంగ్రెస్ అధినాయకత్వం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావించవచ్చు. కానీ ఎస్.పి. ఎంతవరకు దీన్ని పడనిస్తుందనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ ఎస్.పి. సైంధవ పాత్ర పోషిస్తే, కాంగ్రెస్ పరిస్థితి మ రింత దయనీయంగా మారగలదు. ఎందుకంటే ఇప్పుడు చేపట్టిన ప్రక్షాళన ప్రక్రియ వ్యర్థం కావడమే ఇందుకు కారణం. సంఘటన్ శ్రీజన్ అభియాన్ (ఎస్ఎస్ఏ) పేరుతో పార్టీ ప్రక్షాళన ప్రక్రియను వివిధ రాష్ట్రాల్లో చేపట్టినప్పటికీ, ఆయా రాష్ట్రాల భౌగోళిక రాజకీయ పరిస్థితుల కారణంగా ఇది ముందుకు పోవడంలేదు. గుజారాత్‌లో బీజేపీ బలీయంగా వేళ్లూనుకొనిపోవడం, మధ్య ప్రదేశ్‌లో పార్టీలకి చొరబాట్లు, హర్యానాలో గ్రూపు తగాదాలు, ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ ఆధిపత్యం వెరసి కాంగ్రెస్ అభివృద్ధిని పూర్తిగా నిరోధిస్తున్నాయనే చెప్పాలి.

THE QR CODE GENERATOR

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు





- పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే
- కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ
- కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి
- బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం
- రైతులకు రుణమాఫీ...బోనస్ ఇచ్చిన ఘనత మాది
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం..కూలేశ్వరంగా మారింది
- ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టం లేదు
- నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ
- బిఆర్ఎస్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన సీఎం రేవంత్

**నల్గొండ,నేటిధాత్రి:**

బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగుతున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3. 10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళ్లు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ తదతరులు పాల్గొన్నారు.

# గీసుగొండలో డిఏఏటీటీ సెంటర్ శాస్త్రవేత్తల పర్యటన

- అవసరం మేరకే ఎరువులు వాడాలి
- యూరియా నిరంతర సరఫరా ఉంటుంది – ఆందోళన వద్దు
- మండల వ్యవసాయ శాఖ అధికారి హరిప్రసాద్ బాబు




గీసుగొండ,నేటిధాత్రి:


గీసుగొండ మండలంలో డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ అడ్వైజరీ ట్రాన్స్ఫర్ టెక్నాలజీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగభూషణం,శాస్త్రవేత్తల పర్యటన చేశారు. గీసుకొండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఏరువాక సాగుబడి రైతు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి హరిప్రసాద్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. వానాకాలంలో పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలపడం జరిగింది. రైతులు అవసరం మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని అవసరానికి మించి ఒకేసారి కొనుగోలు చేస్తే కృత్రిమంగా కొరకు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. నిరంతరం ఎరువుల సరఫరా కొనసాగుతుంది కాబట్టి ఏ విధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ నెలకు సరిపడా బ్యాగులు మాత్రమే కొనుగోలు చేయాలని రైతులను కోరారు. అదేవిధంగా నానో ఉత్పత్తులైన యూరియా, డిఏపిలను ఏ విధంగా వినియోగించాలో దాని వల్ల ప్రయోజనాలు ఏమిటో రైతులకు తెలియజేసినట్లు ఏ.ఓ అనంతరం చాడ కొమరారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో సోయాబీన్ పంటపై డ్రోన్ ద్వారా ద్రవరూప ఎరువులను పిచికారి చేయించారు. డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ అడ్వైజరీ ట్రాన్స్ఫర్ టెక్నాలజీ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ నాగభూషణం, శాస్త్రవేత్తలు డాక్టర్ విజయ్ భాస్కర్,డాక్టర్ విశ్వతేజలు కొనయమాకులలో వివిధ పంటలను పరిశీలించి రైతుల సాగు వివరాలను, ప్రస్తుతం ఉన్న చీడపీడల గురించి అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. పత్తిలో బెట్ట పరిస్థితిలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉందని దీనికోసం కాండానికి బొట్టు పెట్టే పద్ధతిని పాటించి సమర్థవంతంగా వాటిని అరికట్టవచ్చు అన్నారు. మొక్కజొన్న పంటలో కత్తెర




పురుగును రైతులు శాస్త్రవేత్తలకు చూపించగా స్పినెటోరాం (11.7%) 0.5 మి.లీ లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ (5%) 0. 4 గ్రా లేదా క్లోరాన్‌ట్రానిలిప్రోల్ (18.5%) 0.3 మి.లీ / లీటర్ నీటికి కలిపి సుడిలో స్ప్రే చెయ్యాలన్నారు రైతులకు పలువిధాలుగా సలహాలు సూచనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఏఈఓ రజిని, గ్రామ కార్యదర్శి రైతులు పాల్గొన్నారు.

# తిరుపతి రైల్వే యార్డులో అగ్నిప్రమాదం

## హిసానర్ ఎక్స్‌ప్రెస్ బోగీ పూర్తిగా దగ్ధం



**తిరుపతి,నేటిధాత్రి:**

రైల్వే స్టేషన్ యార్డులో అగ్నిప్రమాదం సంభవించింది. యార్డులో ఉన్న హిసార్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగి బోగీ పూర్తిగా కాలిపోయింది. రాజస్థాన్‌లోని హిసార్ నుంచి వచ్చిన హిసార్ ఎక్స్‌ప్రెస్ రెండు గంటలు ఆలస్యంగా తిరుపతికి చేరుకుంది. ప్రయాణికులను రైల్వే స్టేషన్‌లో దింపిన తర్వాత ట్రైన్ యార్డులోకి వచ్చింది. ఈ క్రమంలో ఇంజిన్ వెనుకపైపు ఉన్న బోగీలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. అక్కడ పక్కనే మరో ట్రాక్‌పై ఉన్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోని జనరేటర్ బోగికి మంటలు వ్యాపించాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనస్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కానీ, ఆ లోపే హిస్సార్ ఎక్స్‌ప్రెస్ బోగీ పూర్తిగా కాలిపోయింది. రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోని జనరేటర్ బోగీ పాక్షికంగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ ప్రమాదం కారణంగా ఇతర రైళ్లకు ఎలాంటి నష్టం జరగలేదన రైల్వే పోలీసులు తెలిపారు. ఘటనపై మరింత దర్యాప్తు జరుగుతుందని పేర్కొన్నారు.

# జలవివాదంపై కేంద్రం చొరవ

- ఇరు రాష్ట్రాల సిఎంలతో 16న పాటిల్ భేటీ
- చంద్రబాబు,రేవంత్ రెడ్డిలకు ఆహ్వానం
- నేడు ఢిల్లీ వెళ్లనున్న ఎపి సిఎం చంద్రబాబు



న్యూఢిల్లీ,నేటిధాత్రి:

ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న దిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది. మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదనలతో గోదావరి జలాలపై రచ్చ సాగుతోంది.

ఈ క్రమంలో కేంద్రం ఈ భేటీ ఏర్పాటుచేయడం గమనార్హం. అయితే రేవంత్ ఢిల్లీ వెళతారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇకపోతే ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ- కానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు చేయనున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించనున్నారు. బుధవారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ- కానున్నారు. ఎల్లుండి సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 8 మంది మంత్రులు, అధికారుల బృందం ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళ్లనుంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ బృందం సింగపూర్ లో పర్యటించనుంది. మంత్రులు లోకేశ్,నారాయణ,టీ-బీ భరత్, ఐఏఎస్ అధికారులు కాటంనేని భాస్కర్, ఎన్. యువరాజ్,కార్తికేయ మిశ్రా,కె. కన్నబాబు,సాయికాంత్ వర్మ ఈ బృందంలో ఉంటారు. పర్యటన ప్రధాన అజెండా రాజధాని నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడమేనని సమాచారం. సింగపూర్ నగర ప్రణాళిక, నగర సుందరీకరణ,ఉద్యానవనాలు,ఓడరేవులు,మౌలిక వసతుల కల్పన, భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి విషయాలను బృందం అధ్యయనం చేయనుంది.

# మహిళా పేషెంట్ పట్ల అసభ్య ప్రవర్తన

## వార్డుబాయ్‌ను చితకబాది పోలీసులకు అప్పగింత



**హైదరాబాద్,నేటిధాత్రి:**

హైదరాబాద్ విద్యానగర్ లోని ఆంధ్ర మహిళా సభ ఆసుపత్రిలో దారుణం వెలుగుచూసింది. ఓ వార్డ్ బాయ్ మహిళా పేషెంట్ పై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స కోసం వచ్చిన ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. అసభ్య ప్రవర్తనతో మహిళా పేషంట్ కేకలు వేసింది. మహిళా పేషంట్ అరుపులతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. అక్కడే ఉన్న బాధితురాలి కుటుంబ సభ్యులు వార్డ్ బాయ్ ని చితకబాదారు. అనంతరం నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు. అసభ్యంగా ప్రవర్తించిన వార్డుబాయ్ ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం ముఖ్యం

- విభేదాలను వివాదాలుగా మార్చకూడదు
- చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీతో జైశంకర్ భేటీ



**బీజింగ్,నేటిధాత్రి:**

దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని భారత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ చైనాకు సూచించారు. విభేదాలు ఎప్పుడూ వివాదాలుగా మారకూడదని, అలాగే పోటీ-.. సంఘర్షణగా మారకూడదని జై శంకర్ అన్నారు. చైనా పర్యటనలో ఉన్న ఆయన.. ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టియాంజిన్ వేదికగా మంగళవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకోవాలని, మంచి ఫలితాలు రావాలని కోరుకున్నట్లు చెప్పారు. ఇరుదేశాల విదేశాంగశాఖ మంత్రుల సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ.. భారత్, చైనా మధ్య స్థిరమైన సంబంధాలు ప్రపంచానికే మేలు చేస్తాయని తెలిపారు. మంగళవారం జరగనున్న ఎస్‌సీవో సమావేశంలో ముఖ్యంగా తీవ్రవాదం, వేర్పాటువాదం, ఉగ్రవాదం అనే అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందని జైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్న కృతనిశ్చయంతో భారత్ ఉందని పునరుద్ఘాటించారు. విదేశాంగశాఖ మంత్రిగా ఇరుదేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత వాంగ్ యీ పైనా ఉందని జైశంకర్ తెలిపారు. నిర్మాణాత్మకమైన, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎస్‌సీవోలో చర్చలు సాగుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ 2024లో ఇరుదేశాల నేతల సమావేశం జరిగిన తర్వాత నుంచి ఇరుదేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో ముందుకు సాగుతున్నాయి. బాధ్యతాయుతంగా మన రెండు దేశాలు దానిని కొనసాగించాలి. ఇటీ-వల కాలంలో పలు అంతర్జాతీయ వేదికల్లో కలిసేందుకు, వ్యూహాత్మక చర్చలు జరిపేందుకు అవకాశం లభించింది. ఇలా క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు- చేసుకొని పరస్పరం చర్చించుకుంటే రెండు దేశాలకూ మేలు జరుగుతుందని భారత్ ఆశిస్తోంది. భారత్, చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తవుతుంది. ఐదేళ్ల విరామం తర్వాత ప్రఖ్యాత మానసరోవర్ యాత్ర పునఃప్రారంభమైనందుకు సంతోషంగా ఉంది. ఈ విషయంలో చైనాకు కృతజ్ఞతలు చెబుతున్నాని అన్నారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో గత 9 నెలల్లో కీలక పురోగతి సాధించాం. సరిహద్దు వెంబడి ఘర్షణ వాతావరణం లేకుండా చర్యలు తీసుకున్నాం. ద్వైపాక్షిక సంబంధాలు సజావుగా సాగుతున్నాయనడానికి ఇదే నిదర్శనం. ఉద్రిక్తతలను తగ్గించడంతో సహా సరిహద్దుకు సంబంధించిన ఇతర అంశాలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఆర్థికంగా రెండు బలమైన దేశాలు కలిసి ముందుకు వెళ్తే.. త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

# ఇంజనీరింగ్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె




సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్

**గుంటూరు, నేటిధాత్రి:**

ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుభూతి మాటలతో గందరగోళపరుస్తుందని వెంటనే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కే ఉమా మహేశ్వర రావు అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం మంగళగిరి కార్పొరేషన్ ఎదుట గల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి అనేక పర్యాయములు తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. సమ్మె ప్రారంభించగానే పరిష్కరిస్తామని మాటలు చెప్పడం కాదని వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొన్ని చోట్ల అధికారులు ఇంజనీరింగ్ కార్మికులను బెదిరిస్తున్నారని, బెదిరిస్తే బెదిరిపోయే కార్మికులు కాదని ఆయన అన్నారు. బెదిరింపులు ఆపేసి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో, కూటమి ప్రభుత్వ హయాంలో అనేకసార్లు శాంతియుతంగా నిరసనలు తెలియజేసి, ధర్నాల రూపంలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు చేస్తున్న సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. నెలకు 13 వేల రూపాయలతో ఎలా జీవనం కొనసాగిస్తారని అన్నారు. వెంటనే ప్రభుత్వం వేతనాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ ఇంజనీరింగ్ కార్మికులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళగిరిలో కార్మికులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్లే కార్డులు పట్టు-కొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మంగళగిరి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్పొరేషన్ కార్యాలయం నుండి ప్రారంభమై దేవస్థానం రోడ్డు, గాలిగోపురం మీదగా మెయిన్ బజార్, మిద్ది సెంటర్, అన్నపూర్ణ థియేటర్ మీదుగా గౌతమ్ బుద్ధ రోడ్డుకు చేరుకొని అక్కడనుండి మరల కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. కాగా ర్యాలీని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వివి జవహర్లాల్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ నాయకులు ఎం శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, కే సాంబశివరావు, ఎస్ నాగరాజు, పి రాము, కేదార్నాథ్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు



- కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం
- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి ముర్ము
- ముగిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితులయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్ నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరపున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరపున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ- చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరపున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ఇకపోతే ఎన్‌డిఎలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అశోకగజపతికి గవర్నర్ పదవి దక్కింది. చంద్రబాబు కీలకంగా వ్యవహరించి తన నమ్మిన బంటుకు గవర్నర్ పదవి ఇప్పించుకున్నారు.

# కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

**హైదరాబాద్, నేటిధాత్రి:**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమర్థించుకున్నారు. 2017 తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఒక పుస్తకం ప్రచురించిందని.. ఆ పుస్తకానికి ముందుమాట రాసింది కేసీఆరేనని గుర్తుచేశారు. ఆ పుస్తకంలో 'మంచం పొత్తు - కంచం పొత్తు' అని ఉంటుందని చెప్పుకొచ్చారు . తెలుగు వ్యాకరణ భాషపై తనకు పట్టు- ఉందని ఉద్ఘాటించారు తీన్మార్ మల్లన్న. ఏ పదాలు వాడాలి, ఏ పదం వాడకూడదనేది తనకు తెలుసునని నొక్కిచెప్పారు. 'కంచం పొత్తు - మంచం పొత్తు' అంటే బీసీల భాషలో వియ్యం పొత్తు అనే అర్థం వస్తోందని గుర్తుచేశారు. వాళ్ల భాషలో 'మంచం పొత్తు' అంటే ఏంటో తనకు తెలియదని విమర్శించారు. సోమవారం శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తీన్మార్ మల్లన్న కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల ఉద్యమాన్ని ఆపాలనే కవిత కుట్ర చేస్తున్నారని తీన్మార్ మల్లన్న ధ్వజమెత్తారు. దొరసానికి బీసీల భాష ఏం తెలుసని కవితని పరోక్షంగా విమర్శించారు. కవిత, ఆమె ప్రేరేపిత గుండాలు చేసిన అరాచకంపై శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశానని తెలిపారు. కవిత మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కవితపై విచారణ చేస్తామని గుత్తా సుఖేందర్‌రెడ్డి తనకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కవిత బీసీ వాదంపై దాడి చేస్తోందని ఆక్షేపించారు. కవితకి అధికారం పోయినా అహంకారం తగ్గడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కవిత చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని తీన్మార్ మల్లన్న ప్రశ్నల వర్షం కురిపించారు.

# కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో మరణ మృదంగం


## 20 నెలల పాలనలో 93 మంది విద్యార్థుల మృతి

- బీఆర్ఎస్ పాలనలో దేశానికి దిక్సూచి.. నేడు దిక్కు మాలిన స్థితి
- స్వయంగా మానిటర్ చేస్తానన్న సీఎం మాటలు నీటి మూటలు
- గురుకులాల దీన స్థితిపై మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం



- "హన్మకొండ ధర్మసాగర్ మండలం కరుణా పురం మహాత్మా జ్యోతి బాపూలే బాలుర గురుకుల కళాశాలలో విద్యార్థి మృతి.
- యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తుఫ్రాన్ పేట బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య
- నల్గొండ జిల్లా దేవరకొండ ఎస్టీ బాలికల గురుకులంలో ఫుడ్ పాయిజన్,
- 15 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలు.
- మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం బీసీ గురుకులంలో పురుగులన్నం మాకొద్దు అంటూ రోడ్డెక్కిన విద్యార్థులు."

**హైదరాబాద్,నేటిధాత్రి:**
గురుకులాల్లో జరుగుతున్న మరణ మృదంగానికి ఎవరు బాధ్యులు రేవంత్ రెడ్డి? గురుకులాల ఖ్యాతి నానాటికి దిగజారుతున్నదంటే దానికి కారకులు ఎవరు రేవంత్ రెడ్డి? విద్యార్థులకు కడుపు నిండా అన్నం కూడా పెట్టలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందా? బిఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శమైన గురుకులాలు, రేవంత్ పాలనా వైఫల్యం వల్ల నిర్వీర్యం అవుతుండటం దారుణం. విద్యావ్యవస్థ పట్ల కాంగ్రెస్ చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి వల్ల లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతున్నది. గురుకులాలపై స్వయంగా తానే మానిటరింగ్ చేస్తానని రేవంత్ రెడ్డి ప్రకటించి నెలలు గడుస్తున్నా గురుకులాల దుస్థితి మాత్రం మారలేదు. విద్యాసంవత్సరం మొదలైందంటే పిల్లలు బడికి వెళ్లి చదువుకుంటారని సంబుర పడాల్సింది పోయి, వారి ప్రాణాల గురించి ఆందోళన చెందాల్సిన పరిస్థితి తల్లిదండ్రులకు వచ్చింది. గురుకులాల్లో వరుసగా చనిపోతున్న విద్యార్థుల వార్తలు విని ఊళ్లలోని తల్లిదండ్రులు భయపడుతున్నారు. 20నెలల కాంగ్రెస్ పాలనలో 93 మంది విద్యార్థులు మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయం. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. భావి తెలంగాణ భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతున్నది. నాడు దేశానికి దిక్సూచిలా నిలిచిన తెలంగాణ విద్యావ్యవస్థ.. నేడు దిక్కుతోచని స్థితికి చేరింది. మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కావాలి, ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి? రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలకు మెస్ చార్జీలను చెల్లించేందుకు గ్రీన్ చానల్ ఏర్పాటు చేస్తామని ప్రగల్భాలు పలికి ఏడాది గడిచింది తప్ప అమలు జరగలేదు. ఉడకని అన్నం, నీళ్ళ చారు, నాణ్యత లేని పప్పు తినకలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేక గుడ్లు, పండ్లు విద్యార్థులు అందించని పరిస్థితి. ఇంకెన్ని రోజులు విద్యార్థులు పస్తులుండాలి, ఇంకెన్ని రోజులు గొడ్డు కారం అన్నం తిని కడుపు నింపుకోవాలి? గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, ఫుడ్ పాయిజన్లు నిరోధించాలని, ఆత్మహత్యలు జరగకుండా తక్షణం చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.








# "మేడం" మాకు న్యాయం చేయండి

## ప్రభుత్వ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు.


- "ప్రభుత్వ ఉద్యోగి" భారీ నుండి మమ్మల్ని కాపాడండి.
- కర్కశం లేని "ప్రభుత్వ ఉద్యోగి" ఘటన ఆలస్యంగా వెలుగులోకి..
- "కాశీబుగ్గ కమలం నాయకుని" అండదండతో "ప్రభుత్వ ఉద్యోగి" ఆస్తి కాజేసాడని బాధితుల ఆరోపణ..?
- అసలు వారసులు ఉండగా.. లేరని తప్పుడు వీలునామా రాయించి, 2కోట్ల ఆస్తి కాజేశారని మీడియాతో మాట్లాడుతూ బాధితుల ఆవేదన
- బతికున్నప్పుడే వీలునామా ఎందుకు రాయాల్సి వచ్చింది? సాధుకున్న వారికి తెలియకుండా వీలునామా, ఆస్తి మార్పిడి చేయడం ఏంటి అనేది బాధితుల ప్రశ్న?
- బాధితులు గ్రీవెన్స్ లో కలెక్టర్ కు పిర్యాదు. స్పందించిన కలెక్టర్ స్థానిక వరంగల్ ఏసిపి కి, వరంగల్ జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీకి అటాచ్ చేసినట్లు సమాచారం.









బ్యాంకులో నామినీగా తన కూతురు రమాదేవి పేరు పెట్టిన రాజ్యలక్ష్మి..



రాజ్యలక్ష్మి కూతురు రమాదేవి పదవ తరగతి మెమో..



పోలీసు స్టేషన్ లో బయట మాట్లాడుకుంటాం అని రాసిచ్చిన పేపర్..



రాజ్యలక్ష్మి బ్యాంక్ అకౌంట్ లో, ప్రభుత్వ ఉద్యోగి పేరు మీద ఈమెయిల్ ఐడి ఎలా ఉంటుంది..


**వరంగల్ ,నేటిధాత్రి:**
మాకు న్యాయం చేయండి అంటూ కాశీబుగ్గకు చెందిన గోవిందుల రమాదేవి, సుధాకర్ లు సోమవారం గ్రీవెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.. కాశీబుగ్గకు చెందిన గోవిందుల రాజ్యలక్ష్మి(80), భర్త రామస్వామి అనే మహిళ అనారోగ్యంతో ఇటీవలే చనిపోయింది. అదే రోజు "శవం సాక్షిగా ఆస్తి కోసం లొల్లి"..., "ఆస్తి కోసం అంత్యక్రియలు ఆగిపోయాయి" అనే వార్తలు 15రోజుల కింద సోషల్ మీడియాలో, వివిధ పత్రికల్లో వైరల్ అయిన విషయం తెలిసిందే. అయితే చనిపోయిన మహిళకు పిల్లలు లేకుంటే తన చెల్లి కూతురు అయిన గోవిందుల రమాదేవిని, మరిది కొడుకు అయిన గోవిందుల సుధాకర్ ను సాధుకున్నట్లు బాధితులు మీడియాకు తెలిపారు. అప్పటి నుండి వాళ్ళు కూడా సదరు మహిళను (రాజ్యలక్ష్మి) తల్లిగా, ఆమె భర్తను (రామస్వామి) తండ్రిగా, ఆమె ఇంటి పేరునే (గోవిందుల) తమ ఇంటి పేరుగా మార్చుకొని జీవిస్తున్నామని తెలిపారు. మమ్మల్ని సాధుకొని పెంచి పెద్ద చేసి పెళ్లి జరిపించింది అని, అందరం ఒకే ప్రాంతంలో వేరు వేరు దగ్గర ఉండేవారం అని, మా తల్లి గారికి మేము అందుబాటులో ఉంటూ ఆమె బాగోగులు చూసుకునే వాళ్ళం అని, ఈ మధ్య యేడాది కాలంలో ఆర్థిక ఇబ్బందుల వల్ల రాకపోకలు ఆలస్యం కారణంగా, ఇంటి పక్కనే ఉండే, మరో దగ్గరి బంధువు (ప్రభుత్వ ఉద్యోగి) మా అమ్మను నెలకొకసారి పెన్షన్ కోసం బ్యాంకుకు తీసుకెళ్లడం, రావడం, ఆమెను చూసుకునే వారు అని తెలిపిన బంధువులు. మా అమ్మకు సహాయం చేస్తున్నాడు అని అనుకున్నాం కానీ.., సదరు ప్రభుత్వ ఉద్యోగి దురుద్దేశంతో, ముందు జాగ్రత్తగా, మా అమ్మ పేరు మీద ఉన్న ఇల్లు, ఆస్తి, బంగారం, బ్యాంకులో డబ్బులు అన్ని తన పేరు మీదకు మార్చుకున్నట్లు తెలిసి అవాక్కయి, పోలీసు స్టేషన్లో పిర్యాదు చేశామని తెలిపారు. అయితే మృతురాలి ఆస్తి కోసం పక్కా ప్లాన్ వేసినట్లు బాధితులు అనుమానం వ్యక్తం చేశారు. ఆమెకు వారసులు లేరని, భయ బ్రాంతులకు గురిచేసి.., ఎవరినీ సాధుకోలేదు అని తప్పుడు అఫిడవిట్ సైతం తయారీ చేసి.., అధికారులను బురిడి కొట్టించి, ఆస్తి మార్పిడి చేసిన ప్రభుత్వ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు..

### సాధుకున్న వాళ్ళు ఉండగా, వారసులు లేరని వీలునామా?

మీడియాతో మాట్లాడుతూ మృతురాలికి మేము సాదుకున్న కూతురు (పదవ తరగతి మెమో ప్రకారం, గోవిందుల రమాదేవి, తండ్రి రామస్వామి..) అలాగే కొడుకు గోవిందుల సుధాకర్) ఉన్నాము. అయితే మేము లేనట్టు అఫిడవిట్ చేయించి, అధికారులతో కుమ్మక్కై.., తనకున్న పలుకుబడితో ఆస్తి మార్పిడి చేశారు అని తెలిపారు. మరి మేము ఎవరు అని బాధితుల ప్రశ్న? ఎలాంటి విచారణ చేయకుండానే ఆస్తి మార్పిడి చేసిన మున్సిపల్, రిజిస్ట్రేషన్ అధికారులను సైతం ప్రశ్నిస్తున్నారు బాధితులు.

### పోలీసులను ఆశ్రయించిన బాధితులు..

తమ అమ్మ పేరు మీద ఉన్న ఆస్తి తమకు తెలియకుండా కాజేసిన విషయం తెలుసుకొని స్థానిక ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా, సదరు ప్రభుత్వ ఉద్యోగి వచ్చి, మేము బయట కులపెద్ద మనుషుల ముందు మాట్లాడుకుంటాం, అని స్టేషన్లో రాజిపత్రం రాసిచ్చి, తీరా ఇప్పుడు చేతులెత్తేసిన తీరుపై బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ఉంటే కోర్టులో చూసుకుందాం అంటూ, సదరు ఉద్యోగి ఇబ్బంది పెడుతున్నట్లు తెలిపిన బంధువులు. కుల పెద్ద మనుషుల మాటలు వినకుండా, వారి దగ్గరికి రాకుండా, స్థానిక ప్రజలను సైతం ధిక్కరించి, మానవత్వం మరచి, మృతురాలి ఆస్తి కోసం కోర్టు మెట్లు ఎక్కడానికి కూడా సిద్ధమైన ప్రభుత్వ ఉద్యోగి పట్ల చీదరిస్తున్న బంధువులు.



బాధితులు ఇచ్చిన పిటిషన్..

### సాధుకున్న వారసులకు తెలియకుండా వీలునామా ఎందుకు రాయాల్సి వచ్చింది?

మృతురాలు మరణించక ముందే తన పేరు మీదకు కోట్ల రూపాయల ఆస్తులు రాయించుకున్న ప్రభుత్వ ఉద్యోగి. ఎందుకు రాయించుకున్నావో తెలుపాలి అంటున్న బంధువులు. పైగా అతను చేసేది ఓ ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగం అని, నెలకు లక్షా యాభై వేల రూపాయల జీతం వస్తుంది, కానీ మేనత్త ఆస్తి కాజేసిన వైనం నగరంలో హాట్ టాపిక్ గా మారింది. సాదుకున్న కూతురును, కొడుకును సైతం పక్కన పెట్టి, తన పేరు మీద ఆస్తి రాసుకోవడం సర్వత్ర చర్చనీయాంశం అవుతున్న సంఘటన.. సాధుకున్న కూతురిని, కొడుకును, బంధువులను పక్కన పెట్టి, పక్కా ప్రణాళిక ప్రకారం ఆస్తి రాయించుకున్నట్లు బంధువుల ఆవేదన.. స్థానిక ప్రజలు, పెద్ద మనుష్యులు చెప్పిన వినకుండా కోర్టులో చూసుకుందాం అంటూ, స్థానిక నాయకుడి అండతో బెదిరిస్తున్నట్లు బాధితులు వాపోయారు.

### మృతురాలి బ్యాంక్ అకౌంట్ కు, ప్రభుత్వ ఉద్యోగి ఈమెయిల్ ఐడి? ఇదెలా సాధ్యం?

మృతురాలి పేరిట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో బ్యాంక్ ఖాతా ఉండగా, ఆ అకౌంట్ కు, సదరు ఉద్యోగి తన "ఈమెయిల్ ఐడి పెట్టి", తద్వారా ఆన్లైన్ బ్యాంకింగ్ సేవలు వాడి, డబ్బులు తన ఖాతాలోకి బదిలీ చేసుకున్నట్లు బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అసలు మా అమ్మ పేరు మీద ఉన్న బ్యాంక్ ఖాతాలో ఆయన ఇమెయిల్ ఐడి ఎలా సాధ్యం. బ్యాంక్ అధికారులు సైతం ఈ విషయాన్ని స్పష్టం చేయడానికి అందుబాటులోకి రాలేదు.

### 2023లో వారసులు లేరని వీలునామా?

బాధితులు తెలిపిన ప్రకారం మా అమ్మను భయపెట్టి వీలునామా రాయించి, 10లక్షల నగదు, 25తులాల బంగారం, సుమారు రెండు కోట్ల రూపాయల విలువ చేసే ఇళ్లు, జాగా తన పేరు మీద రాసుకున్నట్లు బంధువుల ఆవేదన. వృద్ధురాలు ఆస్తి తన పేరు మీద రాసుకోవడమే కాకుండా, తాను వేసుకున్న ప్రణాళికలో భాగంగా, ఒక న్యాయవాది ద్వారా లీగల్ గా చెల్లుబాటు అయ్యేలా, లీగల్ మాటలు అన్ని వీడియో రూపంలో భద్రపరుచుకున్నాడు అని బంధువుల ఆవేదన. తనతో (మృతురాలి) మాటల ద్వారా చెప్పించి, తన ఆస్తి ఇతనికే రాస్తున్న అని వీడియోలు సైతం తీయించుకోవడం చూస్తే అతనికి మా అమ్మ ఆస్తి, డబ్బుల పట్ల ఉన్న పైశాచికత్వం ఎలా ఉందో మీరే అర్థం చేసుకోవాలని అంటున్నారు వృద్ధురాలి బంధువులు. బ్యాంకు సిబ్బంది కొందరు, వృద్ధురాలు బ్యాంక్ ఖాతకు ప్రభుత్వ ఉద్యోగి ఈమెయిల్ ఐడి, ఫోన్ నంబర్ పెట్టి నగదు బదిలీ చేయుటకు సహకరించారని బాధితుల ఆరోపణ.

### కుటుంబ సమస్య కూర్చొని మాట్లాడుకుందాం

స్థానికంగా విషయం తెలిసిన, స్థానిక కార్పొరేటర్ ఇరువురికి న్యాయం చేయాలని, మాట్లాడుదాం అని పిలిస్తే, సదరు ప్రభుత్వ ఉద్యోగి రాకుండా, ఏదైనా కోర్టుకు వెళ్తా అంటూ సమాధానం. సదరు ప్రభుత్వ ఉద్యోగికి మద్దతుగా నర్సంపేట నుండి ఒక పీసీసీ మెంబర్, స్థానిక బీజేపీ నేత ఒకరు సదరు కార్పొరేటర్ ను జోక్యం చేసుకోవద్దు అంటూ ఫోన్లు చేసినట్లు సమాచారం. స్థానికంగా ఉండే ఓ సీనియర్ బీజేపీ నేత, ఇంకొకరు ఇద్దరు వ్యక్తులు మమ్మల్ని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు బాధితులు మీడియాతో మాట్లాడుతూ వాపోయారు. ఒంటరి మహిళ నుండి డబ్బులు, బంగారం, ఆస్తి, తప్పుడు వీలునామా ద్వారా, సాధుకున్న కుమార్తె, కొడుకు ఉన్నప్పటికీ, లేరని అబద్ధం చెప్పించి, ఆస్తి, నగదు కాజేసిన ప్రభుత్వ ఉద్యోగిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. మృతురాలి మరణం పట్ల కూడా అనుమానం వ్యక్తం చేస్తున్న బంధువులు. పోలీసులు విచారణ చేస్తే నిజానిజాలు బయటకు వచ్చే అవకాశం ఉందని బాధితుల విన్నపం.

### గ్రీవెన్స్ లో వరంగల్ కలెక్టర్ కు పిర్యాదు..

బాధితులు సదరు ప్రభుత్వ ఉద్యోగిపై, సోమవారం గ్రీవెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయగా, స్పందించిన కలెక్టర్ స్థానిక వరంగల్ ఏసిపి కి, వరంగల్ జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీకి అటాచ్ చేసినట్లు సమాచారం. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని.., సదరు ప్రభుత్వ ఉద్యోగి పనిచేసే దగ్గర సైతం పోరాటం చేస్తామని, సపోర్ట్ చేస్తున్న కమలం పార్టీ నాయకుని పై వారి పార్టీ పెద్దలకు కూడా పిర్యాదు చేస్తామని బాధితులు తెలిపారు. ఏది ఏమైనా కుటుంబ సభ్యుల సమక్షంలో కూర్చొని సామరస్యంగా పరిష్కరించుకోవాల్సిన కుటుంబ పంచాయతీనీ, రోడ్డు మీదకు వచ్చిన తీరు చూస్తే, "ఆస్తి కోసం తగాదాలు షరా మామూలే" అన్నట్లు ఉంది.

**ఎవరా ప్రభుత్వ ఉద్యోగి?, ఆయనకు సహకరిస్తున్న నాయకుడు ఎవరు? పూర్తి వివరాలు త్వరలో...**

# పాతబస్తీ పాడుబడ్డ ఇంట్లో అస్థిపంజరం కలకలం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
నగరంలోని ఓ ఇంట్లో మనిషి అస్థిపంజరం ఉండటం కలకలం రేపింది. హబీబ్‌నగర్ పీఎస్ పరిధిలోని నాంపల్లి మార్కెట్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీ చంద్రమోహన్ ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఏడేళ్లుగా ఆ ఇంటిలో ఎవరూ లేరని.. యజమాని విదేశాల్లో ఉన్నారని స్థానికులు తెలిపారు. అస్థిపంజరం ఎవరిదనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. క్లూస్‌టీమ్ అక్కడికి చేరుకుని ఆధారాలు సేకరించింది. ఇటీవల ఓ యువకుడు శిథిలావస్థలో ఉన్న ఆ ఇంటిలోకి వెళ్లినట్లు సమాచారం. లోపల అస్థిపంజరాన్ని వీడియోలో రికార్డు చేశాడని.. అది వైరల్ కావడంతో యువకుడిని పోలీసులు విచారించినట్లు తెలిసింది. క్రికెట్ బాల్ ఆ ఇంట్లో పడటంతో తీసుకునేందుకు వెళ్లానని యువకుడు తెలిపినట్లు సమాచారం.



దర్యాప్తు చేపట్టిన పోలీసులు

# కివి పండును తప్పనిసరిగా తినాల్సిందే..!

వర్షాకాలం అనేక రకాల రోగాలకు కారణమవుతుంది. ఈ సీజన్‌లో జాగ్రత్తగా లేకపోతే అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. దగ్గు, జలుబు, జ్వరం ఈ సీజన్‌లో కామన్‌గా వస్తూనే ఉంటాయి. ఇక దోమలు కుట్టడం వల్ల చికెన్ గున్యా, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయి. అలాగే కలుషిత ఆహారం తిన్నా, నీళ్లు తాగినా టైఫాయిడ్ వస్తుంది. సాధారణంగా చిన్నారులు లేదా పెద్దలు ఎవరికైనా సరే వర్షాకాలంలోనే ఎక్కువగా రోగాలు వస్తుంటాయి. అయితే ఈ సీజన్‌లో రోగాల నుంచి రక్షణ పొందేందుకు గాను అన్ని రకాల జాగ్రత్తలను పాటించాలి. ముఖ్యంగా ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. శుభ్రమైన ఆహారాన్నే తినాలి. తినే ముందు కచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలి. అలాగే దోమలు వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టాలి. ఇక ఆహారంలో పోషకాలు ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే కివీ వంటి పండ్లను తినాలి. దీని వల్ల అనేక లాభాలు కలుగుతాయి.



### సీజనల్ వ్యాధులకు చెక్..

వర్షాకాలంలో మనకు దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలు వస్తుంటాయి. ఇవి రాకుండా ఉండాలన్నా, వచ్చిన రోగాలు త్వరగా తగ్గాలన్నా మనకు రోగ నిరోధఖ శక్తి ఎక్కువగా ఉండాలి. కివీ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వీటిల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ పండ్ల కన్నా కివి పండ్లలోనే విటమిన్ సి మనకు అధికంగా లభిస్తుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లపై పోరాటం చేస్తుంది. రోజూ కివీ పండ్లను తినడం వల్ల శ్వాసకోశ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. ఇక వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి, కడుపు ఉబ్బరం, ఫుడ్ పాయిజనింగ్ ఇబ్బందులకు గురి చేస్తాయి. ఇలాంటి సమస్యలు ఉన్నవారు కివి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది. కివి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగుల్లో ఆహారం లేదా మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది.

### డెంగీ నుంచి త్వరగా రికవరీ..

డెంగీ జ్వరం వచ్చిన వారు కివి పండ్లను తింటుంటే త్వరగా కోలుకుంటారు. డెంగీ వల్ల రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య పడిపోతుందన్న విషయం తెలిసిందే. అయితే కివి పండ్లను తింటుంటే తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ప్లేట్‌లెట్స్ తయారు అయ్యేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఐరన్ వల్ల రక్తం తయారవడం మాత్రమే కాదు, ప్లేట్‌లెట్ల ఉత్పత్తి సైతం పెరుగుతుంది. కివి పండ్లలో ఉండే ఫోలేట్ ఎర్ర రక్త కణాల తయారీకి దోహదం చేస్తుంది. దీంతో ప్లేట్‌లెట్లు వృద్ధి చెందుతాయి. డెంగీ నుంచి త్వరగా కోలుకుంటారు. కివి పండ్లను యాంటీ ఆక్సిడెంట్లకు నిలయంగా చెప్పవచ్చు. ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కణాలను రక్షిస్తాయి. ముఖ్యంగా ఈ పండ్లలో ఉండే పాలిఫినాల్స్ ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. అలాగే వర్షాకాలం సీజనల్‌గా వచ్చే వ్యాధులు తగ్గిపోతాయి.

### చర్మ సంరక్షణకు..

వర్షాకాలంలో వాతావరణంలో తేమ అధికంగా ఉంటుంది. దీని వల్ల అనేక రకాల చర్మ సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా ఫంగస్, వైరస్ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. కానీ కివి పండ్లను తింటే విటమిన్ సి లభిస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు సైతం తొలగిపోతాయి. కివి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. శరీరం ఇన్సులిన్ ను మరింత సమర్థవంతంగా వాడుకునేలా చేస్తాయి. దీంతో షుగర్ తగ్గి డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా కివి పండ్లను వర్షాకాలంలో తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# కుంకుమ పువ్వు కేవలం గర్భిణీలకే కాదు..
# అందరికీ ఎంతో మేలు చేస్తుంది..!



గర్భంతో ఉన్న మహిళలు కుంకుమ పువ్వును పాలలో కలిపి తాగాలని మన పెద్దలు చెబుతుంటారు. వైద్యులు కూడా ఇదే విషయాన్ని సూచిస్తుంటారు. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగడం వల్ల గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలు ఆరోగ్యంగా పుడతారని వైద్యులు చెబుతుంటారు. అయితే కుంకుమ పువ్వు అనగానే కేవలం గర్భిణీలు మాత్రమే దీన్ని తీసుకోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. వాస్తవానికి కుంకుమ పువ్వును అందరూ తీసుకోవచ్చు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కుంకుమ పువ్వు రెక్కలు 2 తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు తాగవచ్చు. ఇలా కుంకుమ పువ్వుతో తయారు చేసే టీని తాగుతుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### మానసిక సమస్యలకు..

కుంకుమ పువ్వు టీని సేవించడం వల్ల మన మెదడులో న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తి పెరుగుతుంది. డోపమైన్, సెరొటోనిన్‌లు అధికంగా ఉత్పత్తి అవుతాయి. వీటిని మూడ్‌ను నియంత్రించే సమ్మేళనాలుగా చెబుతుంటారు. అందువల్ల కుంకుమ పువ్వుతో తయారు చేసే టీ ని తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. కుంకుమ పువ్వులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా క్రోసిన్, క్రోసెటిన్, సఫ్రనాల్, కాంప్‌ఫెరాల్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధుల వంటి ప్రాణాంతక రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### గుండె ఆరోగ్యానికి..

కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఈ టీని సేవిస్తుంటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. శరీరంలో క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా పెద్దపేగు, బ్రెస్ట్, లంగ్, ప్రోస్టేట్, బోన్ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. ఈ విషయాన్ని సైంటిస్టులు తమ అధ్యయనాల ద్వారా నిరూపించారు. కుంకుమ పువ్వు టీని రోజూ తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. కుంకుమ పువ్వుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలను రక్షిస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే అల్జీమర్స్ రాకుండా అడ్డుకోవచ్చు.

### మహిళల సమస్యలకు..

మహిళలకు నెలసరి సమయంలో అనేక రకాల సమస్యలు వస్తుంటాయి. అలాంటి వారు కుంకుమ పువ్వు టీని సేవిస్తుంటే ఫలితం ఉంటుంతి. దీంతో వారికి ఉండే చిరాకు, తలనొప్పి, ఆహారంపై యావ, నొప్పులు వంటి సమస్యలు తగ్గిపోతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం కుంకుమ పువ్వు టీని తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కుంకుమ పువ్వు టీని తప్పకుండా తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. కంటి చూపుపు పెంచుతాయి. కళ్ల సమస్యలు ఉన్నవారు కుంకుమ పువ్వు టీని తాగుతుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఇలా కుంకుమ పువ్వుతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# దానిమ్మ పండ్లను తినడం మరిచిపోకండి..



## ఎన్నో లాభాలను పొందవచ్చు..!

దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చూసేందుకు ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఈ పండ్లు కనిపిస్తుంటాయి. దానిమ్మ పండ్లను తినేందుకు చాలా మంది ఇష్టం చూపిస్తుంటారు. ఈ పండ్లతో జ్యూస్ తయారు చేసి కూడా తాగుతుంటారు. దానిమ్మ పండ్లను ఈ సీజన్‌లో రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఒక కప్పు దానిమ్మ గింజలను తింటే సుమారుగా 144 క్యాలరీల శక్తి లభిస్తుంది. 32 గ్రాముల పిండి పదార్థాలు, 7 గ్రాముల ఫైబర్, 3 గ్రాముల ప్రోటీన్లు, 2 గ్రాముల కొవ్వు, అధిక మోతాదులో విటమిన్ సి, కె, బి9, పొటాషియం, మాంగనీస్, కాపర్, ఫాస్ఫరస్, మెగ్నిషియం వంటి పోషకాలు లభిస్తాయి. దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

### యాంటీ ఆక్సిడెంట్లు అధికం..

యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లలో దానిమ్మ పండ్లు ఒకటని చెప్పవచ్చు. ఈ పండ్లలో ప్యూనికాలాజిన్స్, ఆంథోసయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందువల్లే ఈ పండ్లు ఎరుపు రంగులో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షిస్తాయి. దీని వల్ల వయస్సు వెనక్కి మళ్లుతుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే నాడీ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ జ్యూస్‌ను తాగితే ఇంకా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

### గుండె ఆరోగ్యానికి..

దానిమ్మ పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఎంతటి వాపులను అయినా సరే ఈ పండ్లు తగ్గిస్తాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అలాగే ఇన్‌ఫ్లామేటరీ బౌల్ డిసీజ్ (ఐబీడీ) సమస్యకు పరిష్కారం లభిస్తుంది. మెటబాలిక్ వ్యాధుల నుంచి సైతం బయట పడవచ్చు. దానిమ్మ పండ్లను తినడం వల్ల మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్తగా ఉండవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది.

### క్యాన్సర్ రాదు..

దానిమ్మ పండ్లలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం దానిమ్మ పండ్లను రోజూ తింటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం మేలు జరుగుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దానిమ్మ పండ్లను తింటే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. ముఖ్యంగా చిన్నారులకు ఈ పండ్లను తినిపిస్తే వారి తెలివితేటలు పెరుగుతాయి. చదువుల్లో రాణిస్తారు. ఈ పండ్లను తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఈ పండ్లను తింటుంటే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే ప్లేట్‌లెట్లను పెంచడంలోనూ దానిమ్మ ఎంతగానో సహాయం చేస్తుంది. కనుక ఈ పండ్లను ఈ సీజన్‌లో తినడం మరిచిపోకండి. లేదంటే అనేక లాభాలను కోల్పోతారు.

# డార్క్ చాకొలెట్లను తరచూ తింటే
# ఇన్ని లాభాలు కలుగుతాయా..



చాకొలెట్లలో అనేక రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. వీటిని చిన్నారుల నుంచి పెద్దల వరకు చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. అయితే అన్ని చాకొలెట్లూ ఆరోగ్యకరం కాదు. కానీ డార్క్ చాకొలెట్లు మాత్రం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాకొలెట్లలో కొకొవా అధికంగా ఉంటుంది. కనుక అలాంటి చాకొలెట్లను తింటే ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. డార్క్ చాకొలెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటి వల్లే ఈ చాకొలెట్లు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ చాకొలెట్లలో ఫ్లేవనాల్స్ ఉంటాయి. ఇది ఒక రకమైన ఫ్లేవనాయిడ్స్ జాబితాకు చెందుతుంది. అలాగే వీటిలో పాలిఫినాల్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి.

### గుండె ఆరోగ్యానికి..

డార్క్ చాకొలెట్లలో అనేక ఆర్గానిక్ సమ్మేళనాలు ఉంటాయి. సాధారణంగా మనకు. ఇవన్నీ బెర్రీ జాతులకు చెందిన పండ్లలో అధికంగా లభిస్తాయి. కానీ డార్క్ చాకొలెట్లను తినడం వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లను అధికంగా పొందవచ్చు. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే శరీరంలో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. డార్క్ చాకొలెట్లలో అధికంగా ఉండే ఫ్లేవనాల్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది రక్త నాళాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫలితంగా బీపీ తగ్గుతుంది. బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా ఉంటాయి. కనుక హైబీపీ ఉన్నవారు డార్క్ చాకొలెట్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

### డయాబెటిస్ నియంత్రణకు..

డార్క్ చాకొలెట్లలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్త పడవచ్చు. డార్క్ చాకొలెట్లు తియ్యగా ఉంటాయి. కానీ తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే షుగర్ లెవల్స్ అంతగా పెరగవు. పైగా ఈ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా డార్క్ చాకొలెట్లను తినవచ్చు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు.

### మెదడు యాక్టివ్‌నెస్ కోసం..

డార్క్ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ మెదడుకు రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. యాక్టివ్‌గా మారుతుంది. అప్రమత్తత పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు. చిన్నారులకు డార్క్ చాకొలెట్లను తరచూ ఇస్తుంటే వారి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. చదువుల్లోనూ రాణిస్తారు. అయితే డార్క్ చాకొలెట్లను మాత్రమే ఇవ్వాలి. చక్కెర అధికంగా ఉండే సాధారణ చాకొలెట్లను ఇవ్వకూడదు. ఇక డార్క్ చాకొలెట్లను తినడం వల్ల మన శరీరంలో ఎండార్ఫిన్లు రిలీజ్ అవుతాయి. ఇవి ఫీల్ గుడ్ హార్మోన్ల జాబితాకు చెందుతాయి. కనుక మన మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్ర లేమి నుంచి బయట పడవచ్చు. ఇలా డార్క్ చాకొలెట్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# గోధుమ పిండికి ఇవి కలిపితే
# టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# అప్పులు చేసిన వారికి శిక్షలు లేవా ?



**డెస్క్,నేటిధాత్రి:**

గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే. రెండు కుటుంబాలు బాగు పడ్డాయి. రాష్ట్రాలు మాత్రం నీరసించాయి. ఈ అప్పులకు వడ్డీలు కట్టలేక మళ్లీ మళ్లీ అప్పులు చేస్తున్నారు. అప్పులు చేసి అభివృద్ది చేస్తున్నామని చెప్పిన కెసిఆర్,జగన్ ఇద్దరూ రాష్ట్రాల ను దివాళా తీయించారు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ది పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన అప్పులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇకపోతే వీరు చేసిన అప్పులకు తోడు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు పద్దతి మార్చుకోవడం లేదు. వడ్డీలు కట్టలేక పోతున్నామని ఇద్దరు సిఎంలు అంటున్నారే తప్ప ఖర్చులు తగ్గించుకోవడం లేదు. ఏ రకంగా ఆదాయం పెంచుదామా, ఎలా ప్రజల నడ్డి విరుద్దామా అన్న ఆలోచనలే తప్ప..దుబారా పథకాలకు కళ్లెం వేయడం లేదు. సన్నబియ్యం అంటే కిలో రూపాయి బియ్యం, పెన్షన్లలో బోగస్ లబ్దిదారులను ఏరివేసే కార్యక్రమం చేయడం లేదు. ఇకపోతే విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ది పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఇప్పుడేమో వాటిని మరచిపోయేలా ప్రజల్లో మళ్లీ సానుభూతి పొందేలా ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. సిగ్గూ ఎగ్గూ లేకుండా చేస్తున్న విమర్శలు చూస్తే మతిపోతుంది. ఇటు కెటిఆర్, హరీష్ రావు, కవితలు, అటు జగన్ ఆయన పరివారం అబద్దాల మూటలతో ప్రజలను వంచించే పనిలో పడ్డారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పుపెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడులక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు. అప్పులనుచి ఇప్పటి కిప్పుడు బయటపడడం సాధ్యం కాదు. రైతుభరోసా విషయంలో ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం సరైన అడుగులు వేస్తోంది. అర్హులకే ఇవ్వడంతో పాటు, గతంలో అప్పనంగా రైతుబంధు సాయం పొందిన వారి జాబితాను సిద్దం చేస్తోంది. దాదాపు 25వేల కోట్లు వృధా అయినట్లు చెబుతున్నారు. ఇలాంటి దుబారాకు సంబంధించి నిక్కచ్చిగా వ్యవహరిం చాల్సిందే. ఎందుకంటే ఆస్తుల మాట ఎలా ఉన్నా ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. కొత్త కొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు కెసిఆర్, జగన్‌లు చాటుకున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేసారు. ఇదంతా అభివృద్దిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెట్టారు. కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నా.. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబులకు పట్టడం లేదు. ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి..ఎంతమంది పేదలు ఉన్నారు..ఎంతమంది కిలో బియ్యం వాడుతున్నారన్నది గమనించడం లేదు. బియ్యం పక్కదారి పట్టి అమ్ముకుంటున్నా పట్టించుకోవడం లేదు. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఉచిత విద్యుత్ కూడా ఇప్పుడు ఆందోళనలకు కారణం అవుతోంది. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్న ప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం వేరన్న పద్దతిలో పాలన సాగాలి. రైతుభరోసా కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రం.. ప్రజలే అని గుర్తించాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర సిఎంలు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగించిన ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు, ఉచిత గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల ద్వారా లక్షల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. విపక్షాలు కూడా విమర్శలు మాని ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టడానికి సహకరించాలి. మంచి సూచనలు ఇవ్వాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యులు కాగలరు. ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్కగట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగు పడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరిపాలన అందించిన వారం అవుతాం.ప్రజలకునేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించక పోవడం సరికాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు. బొక్కసం వెక్కిరించేలా చేయడం వల్ల..అప్పులు చేయడం వల్ల భవిష్యత్ తరానికి కోలుకోలేని దెబ్బ తగలగదని గుర్తించాలి.



# ప్రజల్లో ఆదరణ కోల్పోయిన పార్టీలు?

### ఆ ఇద్దరినీ ప్రజలు ఆదరించడం కష్టమే?

**హైదరాబాద్ , నేటిధాత్రి:**

ప్రజల్లో ఆదరణ కోల్పోతున్నా..ఎదురుదాడి విమర్శలతో పాతకాపులు మళ్లీ బయలుదేరారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా మార్చి, కుటుంబ సక్షేమమే ప్రజల సంక్షేమంగా మార్చిన నేతలు మళ్లీ ప్రజల్లో ఆదరణ కోసం నానా తంటాలు పడుతున్నారు. తెలుగు రాష్ట్రాలను ఒకప్పుడు నిరంకుశంగా ఏలిన జగన్, కెటిఆర్‌లు సుద్దులు చెబుతున్నారు. అటు అధికారం లేక, ఇటు విపక్షంగా రాణించలేక, మిగతా విపక్షాలతో కలవలేక విసిరివేయబడ్డ వీరు ఉనికి కోసం నానా తంటాలు పడక తప్పడం లేదు. వీరి చరిత్ర చూస్తే మరోమారు వీరికి ప్రజలు అధికారం కట్టబెడతారన్న నమ్మకం మాత్రం లేదు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకుని నానా హడావిడి చేసిన కెసిఆర్ ఇప్పుడు ఒంటరి అయ్యాడనే చెప్పాలి. విపక్ష పార్టీలు కూడా కెసిఆర్‌తో కలవాలని కానీ లేదా కలుపుకోవాలని కూడా కోరుకోవడం లేదు. ఈ కోవలోజగన్ కూడా ఉన్నారు. బిఆర్ఎస్ ఏర్పాటు తరవాత అడపాదడపా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం కెసిఆర్ కొంత హడావిడి చేశారు. కెసిఆర్ గతంలో కలసి చర్చించిన విపక్ష నేతలంతా ఇప్పుడు కెసిఆర్ వైపు చూడడం లేదు. వారంతా కాంగ్రెస్‌కు దగ్గరగా కూటమిలో ఉన్నారు. అలా కొందరు అధికార బిజెపికి దగ్గరగా కూడా వున్నారు. మొత్తానికి ప్రజలతో పాటు, ఇతర పార్టీలు కూడా కెసిఆ÷–ను, జగన్‌లను దూరం పెట్టారు. నితీశ్ కుమార్ వ్యూహాత్మకంగా బిజెపికి దగ్గరయి ఎన్‌డిఎలో భాగస్వామి అయ్యారు. జగన్, కెసిఆర్‌లను బిజెపి కోవర్టులుగా మిగతా పార్టీల నేతలు భావిస్తున్నారు. అందుకే బిజెపికి వ్యతిరేక కూటమిలో వీరికి స్థానం దక్కడంలేదు. ఈ క్రమంలో జాతీయ పార్టీని ఏర్పాటు చేసి జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలనుకున్న కేసీఆర్ అధికారం పోవడంతో పాటు, ఉన్న నేతలంతా జారుకోవడంతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఏకాకి అయ్యారు. కేవలం ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు. ప్రజల్లోకి వచ్చి పోరాటాలు చేసే ప్రయత్నాలు కూడా చేయడం లేదు. ఆయన బాధ్యతలను ఇప్పుడు కొడుకు కెటిఆర్, అల్లుడు హరీష్, కూతురు కవితలు మోస్తున్నారు. తన నాయకత్వం కోసం దేశమంతా ఎదురుచూస్తోందని తెలంగాణ ప్రజలను నమ్మించే ప్రయత్నాలను గతంలో ముమ్మరం చేసినప్పుడు కూడా కెసిఆర్‌ను ప్రజలు నమ్మలేదు, రైతులు, రైతు నాయకుల పేరిట ఆ మధ్య ఉత్తరాదికి చెందిన కొంతమందిని సొంత ఖర్చులతో రప్పించుకొని అతిథి మర్యాదలు చేసి వారంతా తన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ప్రకటించారు. కాలం చెల్లిన కొందరు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఇప్పుడిదంతా చూస్తుంటే కెసిఆర్ భావి ప్రధాని కాబోతున్నారన్న హడావిడి చేశారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కర్ణాటకలో కుమారస్వామికి బలం లేదని మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తేల్చేశారు. దీంతో ఆయన ఉనికి కోసం బిజెపి పంచన చేరి కేంద్రమంత్రి అయ్యారు. కేసీఆర్ నాయక త్వాన్ని అంగీకరించి ,ఆయన నాయకత్వంలో ప్రతిపక్షాలను ఏకం చేయడానికి జరిగిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. కెసిఆర్ దేశానికి ప్రధానమంత్రి ఎందుకు కాకూడదని బిఆర్ఎస్ నేతలు ఊరూరా ప్రచారం చేసి బొకకబోర్లా పడ్డారు. కెసిఆర్ రంగు తెలియడంతో ఎన్నికలకు ముందే కమ్యూనిస్టులు కూడా జారుకున్నారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడ్డారు. బెంగాల్లో కూడా ఎక్కడా పెద్దగా ప్రభావం లేదు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు పెట్టని కోటగా ఉన్న పశ్చిమబెంగాల్లో ఇప్పుడు ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్‌కు ఎంతో మంది ఆప్తులను, ఉద్యమనేతలను దూరం పెట్టారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీతో పోల్చితే ప్రతిపక్షాలన్నీ ఆర్థికంగా బలహీనంగా ఉన్నాయి.ఉచిత విద్యుత్, ఉచిత మంచినీరు వంటి నినాదాలతో దేశ ప్రజలు అందరినీ తన వైపు తిప్పుకో గలనని కేసీఆర్ నమ్మారు. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్న నినాదం లేవనెత్తారు. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని తాను చేసిన ప్రకటనకు విశేష స్పందన వచ్చిందని ప్రచారం చేయించుకున్నారు. మొత్తంగా మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో జీరోతో
దరౌట్ అయ్యారు. ఇప్పుడు మరోమారు తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను నమ్మించ వచ్చని అనుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సెంటిమెంట్ ఇక ఏ మాత్రం పనికిరాదని కెసిఆర్ గ్రహించలేక పోయారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు పెద్దగా నేరవేర లేదనే అభిప్రాయం చాలా మందిలో బలపడింది. అందుకే కెసిఆర్‌ను ఓడించారు. ఎపిలోనూ జగన్ స్వయంకృతంతో దెబ్బతిన్నారు. వైకాపా అధినేత, ఎపి మాజీ సిఎం మారోమారు ప్రజలతో మమేకం కావాలని చూస్తున్నారు. రైతులకు పరామర్శల పేరుతో అలజడి సృష్టిస్తున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదు. రాజకీయం చేయడం ద్వారా పబ్బం గడుపుకుని , మళ్లీ ప్రజల్లో సానుభూతి కోసం యత్నిస్తున్నారు. ఈ క్రమంలో తనతో పాటు, పార్టీ నేతలు అనవసర రాద్దాంతం చేస్తూ దుమ్మెత్తి పోయడం అలవాటుగా చేసుకున్నారు. గతంలో పాదయాత్రతో నేనున్నాను...నేను విన్నాను అని నమ్మబలికి నట్టేట ముంచినందుకు ..ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. మీరు వినలేదని గుర్తించామని ప్రజలు చెప్పారు. పక్కనే ఉన్న అమరావతి రైతులు ఐదేళ్లుగా ఆందోళనలు చేసినా ఏ ఒక్కనాడూ పలకరించిన పాపాన పోలేదు. రాష్ట్రంలో రాక్షస రాజ్యం నడిపిస్తూ దోపిడీలు చేస్తున్నా మిన్నాకున్నారు. ఈ క్రమంలో అధికారం పోవడంతో జ్ఞానోదయం అయిన జగన్ ఇప్పుడు మళ్లీ ప్రజలకు చేరువ కావాలని చూస్తున్నారు. ప్రజలతో మమేకం అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశమైన ఆయన పార్టీ ఓటమి సంబంధించి నేతలకు భరోసాను కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు మంచి చేశామని, కానీ ఎందుకో ఓడిపోయామంటూ వెల్లడించారు. ప్రజల్లో ఉంటూ ప్రజలకు మంచి చేసే ప్రయత్నం చేయడం ద్వారా మళ్లీ అధికారాన్ని దక్కించుకుంటామన్న భరోసాను కల్పించారు. ఆ ప్రకాశం, పల్నాడు, చిత్తూరు. పులివెందులలోనూ జగన్ పర్యటించారు. మొన్నటి వరకు తాడేపల్లి చుట్టూ ముళ్ల కంచెలను నిర్మించారు. ఎవరు కూడా చూడదానికి కూడా రాకుండా చేసుకున్నారు. అధికారం పోవడంతో ఇక ప్రజల అవసరం తెలిసి వచ్చినట్లు ఉంది. ప్రతిరోజు ప్రజలను కలిసేందుకు జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకమైన ఏర్పాట్లను చేయించారు. అదికారంలో ఉండగా వివిధ కేసుల్లో ఇరుక్కున్న వారిని న్యాయపరమైన, ఆర్థిక పరమైన సహకారాన్ని అందించేందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేలా హామీ ఇస్తున్నారు. ఈ ఇద్దరూ రాజకీయంగా కోలుకోవడం ఇప్పుడు కష్టమనే చెప్పాలి.

# తెలంగాణ పట్ల వివక్షను మానండి

- వినతిపత్రాలపై దృష్టి పెట్టడిం
- బిజెపి నేతలకు వేణుగోపాలాచారి సూచన



**ఆదిలాబాద్, నేటిధాత్రి:**

బిజెపి నేతలు ఇక్కడి పాలనపై విమర్శలు మాని కేంద్రం నుంచి సాయం అందించే పనులు చేయాలని కేంద్రమాజీ మంత్రి, కాంగ్రెస్ నేత డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. రాజకీయాలకు ఇది సమయం కాదని బిజెపి నేతలు గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాల గురించి వారు పోరాడితే మంచిదని అన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలో దీనిపై దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపై స్పష్టమైన హామిని ఇవ్వడం ద్వారా ప్రజల్లో పేరు సంపాదించుకోవాలని అన్నారు. అనేక పథకాలకు సంబంధించి సిఎం రేవంత్ రెడ్డి పలుమార్లు కలసి వినతి పత్రాలు సమర్పించినా వాటిపై చర్యలు లేవన్నారు. ఖాజీపేట రైల్ కోచ్ ఫ్యాక్టరీ,ఐటిఐఆర్ బయ్యారం ఉక్కు తదితర హామిల విషయంలో కేంద్రం
మాట తప్పిందని అన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. ఇప్పటికే సిఎం, మంత్రులు పలుమార్లు ఢిల్లీలో ప్రధానిని, కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చారని అన్నారు. అవన్నీ సాధించాలని సూచించారు. నిధుల విడుదలలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇప్పటికైనా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.

# కాలంకాదు..కాంగ్రెస్ కాటేస్తోంది

**హైదరాబాద్ , నేటిధాత్రి:**

కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్షయం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు. దశాబ్దాల పాలనలో దండగ చేసిన వ్యవసాయాన్ని దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో పండగ చేస్తే .. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ చేశారు. కానీ పండగల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఊరేగుతున్నది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టు–కు చేరాయి. కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను చేధిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఢిల్లీలోని పలు పాఠశాలలకు బాంబు బెదరింపులు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:


దేశంలో బాంబు బెదిరింపులు తమాషాగా మారాయి. ఢిల్లీలోని పలు పాఠశాలలకు సోమవారం ఉదయం ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీలోని చాణక్యపురిలో గల నేవీ స్కూల్, ద్వారక ప్రాంతంలోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలకు సోమవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. రెండు పాఠశాలలకు ఫోన్ చేసిన ఆగంతకులు స్కూల్స్ ఆవరణలో బాంబులు పెట్టినట్లు– బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పాఠశాలల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఢిల్లీ పోలీసులు రెండు పాఠశాలల్లోనూ తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు– పోలీసులు వెల్లడించారు




అప్రమత్తమైన పోలీసులు తనిఖీలు

# పూజలు సక్రమంగా జరిపించడం లేదు

### రంగంలో భవిష్యవాణి మాతంగి స్వర్ణలత



**హైదరాబాద్,నేటిధాత్రి:**

సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరలో ప్రధాన ఘట్టమైన రంగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఈ ఏడాది వర్షాలు తప్పకుండా కురుస్తాయని, పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని చెప్పారు. రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని, అగ్నిప్రమాదాలు కూడా సంభవిస్తాయని తెలిపారు. జాగ్రత్తగా ఉండాలని భక్తులను హెచ్చరించారు. రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడే భారం తనదని చెప్పారు. బాలబాలికలను మీరు విచ్చలవిడిగా వదిలేస్తున్నారని, కానీ నేను కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నాని చెప్పారు. కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో అది అనుభవిస్తారని, తాను అడ్డురానని పేర్కొన్నారు. 'బోనాల జాతరకు సంతోషంగా సాకలు పోసి బాగా చేశారు. ప్రతీసారి చేసినట్టే ఈ సారి కూడా పొరపాటు చేశారు. ప్రతి సంవత్సరం చెబుతునా.. నా బిడ్డలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాను. నా పూజలు అన్ని సక్రమంగా జరిపించాలి. వేల రాసులు నేను రప్పించుకుంటున్న. నాకు రక్తం బలి ఇవ్వడం లేదు. మీరు మాత్రం ఆరగిస్తారు. నాకు మాత్రం ఇవ్వడం లేదు.. నాకు సరిగ్గా పూజలు చెయ్యకపోతే రక్తం కక్కుకొని చస్తారు. నాకు పూజలు సరిగ్గా జరిపించడం లేదు.. అందుకే మరణాలు పెరుగుతున్నాయి. నేను అస్సలు ఆ విషయంలో అడ్డుపడను. నాకు రక్తం బలి కావాలి. నన్ను కొలిచే వారికి నేను ఎప్పుడు తోడుగా నిలబడుతాను. రాబోయే రోజుల్లో మహమ్మారి వస్తుంది. ప్రజలు జాగ్రత్త ఉండాలి. అగ్ని ప్రమాదాలు బాగా జరుగుతాయి. ఈ సంవత్సరం కూడా వర్షాలు బాగా కురుస్తాయి. ఐదు వారాలు పాటు– నాకు పూజలు, సాక పోసి ఆనంద పరచాలి. నాకు రక్తం చూపించండి లేకపోతే అల్లకల్లోలం జరుగుతుంది. నా రూపాన్ని పెట్టడానికి కూడా అడ్డుపడుతున్నారు.' అని మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.

# పశుపక్ష్యాదులను చూసి నేర్చుకోవాలి !

**తిరుమల, నేటిధాత్రి:**



అన్ని జన్మలకన్నా మానవ జన్మ ఉత్కృష్టమైనదంటారు. మాట్లాడగలగడం వల్లనే అలా అని ఉంటారు. మిగతా జంతుజాలంతో పోలిస్తే మనావుడికి మాట్లాడడం, ఆలోచించడం వంటి ఉన్నత లక్షణాలు ఉన్నాయి. పశుపక్ష్యాదుల్లోనూ ఎన్నో ప్రత్యేకతలున్నాయి. సాటి ప్రాణికి సాయపడటం, ఆపదలో ఆదుకోవడం, అండగా నిలబడటం, ఆసరా కావడం లాంటివి చూడవచ్చు. కొన్ని సమయాల్లో పశుపక్ష్యాదుల్లో జన్మతః వచ్చే లక్షణాలు అరుదైనవిగా చూస్తాం. మనిషితో పోలిస్తే అవి ఎంతగా పరిణతితో ఉంటాయన్నది గమనించవచ్చు. ఒక కాకి మరణిస్తే ఎన్నో కాకులు చుట్టూ చేరతాయి. ఒక చీమ చనిపోతే మరో చీమ మోసుకుపోతుంది. ఒక పక్షి పెట్టిన గుడ్డును మరో పక్షి పొదిగి పిల్లల్ని చేస్తుంది. అలా చేసినందుకు అవి ఏ ప్రతిఫలాన్నీ ఆశించవు. కానీ బుద్ధిజీవి అనిపించుకున్న మానవుడు అలాంటి సేవలు చెయ్యాలంటే ప్రత్యేకంగా అలవాటు చేసుకోవాలి. లేదా ఇతరులెవరైనా ప్రేరణ కలిగించాలి. ఈ రెండూ కాకపోతే ఆ పని చెయ్యడం వల్ల కొంత ప్రతిఫలమైనా ఉండాలి. ఇది ఎంతవరకు సమంజసమో ఎవరికి వారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఉత్కృష్టమైంది అనిపించుకున్న మానవజన్మ కలిగినందుకు అందరికీ ఉపయుక్తమై పనులు చెయ్యడానికి శ్రద్ధ చూపాలి. దీన్ని బాధ్యతాయుత ఆధ్యాత్మికత అంటారు. అప్పుడే మన జన్మకు సార్థకత ఉంటుంది. స్వార్థం లేకుండా సమాజం కోసం పాటుపడాలి.

# చంద్రబాబు వయసుపై పేర్ని వ్యాఖ్యల దుమారం



- తీవ్ర అసహనంలో వైకాపా నేతలు
- రాజకీయ దురుద్దేశ్యంతో కూడుకున్నవి
- కుట్రలు చేసే కు సంస్కృతి వారిది
- మాజీమంత్రి యనమల రామకృష్ణుడు విమర్శలు

**అమరావతి, నేటిధాత్రి:**

సీఎం చంద్రబాబునాయుడపై పై వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యల వెనుక కుట్ర ఉందని టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ఆరోపించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నంత కాలం తాను అధికారంలోకి రాలేనని జగన్ ఆందోళనగా ఉన్నారని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి , వైసీపీ నేతల వ్యాఖ్యలపై యనమల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు వయస్సు 76 సంవత్సరాలు అని.. ఆయన ఎన్ని రోజులు బతుకుతారని.. ఎన్ని రోజులు సీఎంగా కొనసాగుతారంటూ మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై యనమల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో జగన్, వైసీపీ నేతలు తీవ్ర అసహనంలో ఉన్నారని తెలస్తోందని అన్నారు. అందువల్లనే రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు చంద్రబాబు లేదా టీడీపీ నేతలపై వైసీపీ శ్రేణులు దాడులకు ప్రయత్నించే అవకాశం అనుమానం వ్యక్తం చేశారు. రాజకీయ ప్రత్యర్థులను తొలగించడం వైఎస్ కుటుంబానికి కొత్త కాదని తెలిపారు. తనకు సీఎం పదవి ఇవ్వలేదన్న అక్కసుతో రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలలో జగన్ క్రూర రాజకీయాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అధికారం కోసం వైఎస్ కూడా తన హయాంలో హైదరాబాద్ పాతబస్తీలో కల్లోలం సృష్టించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ నేతలు పీవీ నరసింహారావు, నేదురుమల్లి, విజయభాస్కర్ రెడ్డి వంటి వారిని వైఎస్ రాజకీయ వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. వైఎస్, జగన్ రాజకీయాల కోసం, అధికార పీఠం కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. తనపై ఉన్న 11 క్రిమినల్ కేసులతో జైలులో ఉన్న సమయంలో సహాయం చేసిన తల్లి విజయమ్మ, సోదరి షర్మిలను కూడా జగన్ రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తల్లి, చెల్లిని కూడా రాజకీయంగా తొలగించాలన్న కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జగన్ జైలులో ఉన్న సమయంలో అతని కోసం కష్టపడినప్పటికీ వారికి వ్యతిరేకంగా తన స్వప్రయోజనాల కోసం జగన్ ఎంతకైనా తెగిస్తారని యనమల రామకృష్ణుడు దుయ్యబట్టారు. వైకాపా నేతలు చేసిన వ్యాఖ్యలు అమానుషమైనవి, నేరపూరితమైనవి. రాజకీయంగా తీవ్ర నిరాశలో ఉన్న ఆ పార్టీ నేతలు ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడలేకే ఆ పార్టీ దాడులకు ప్రేరేపిస్తూ.. అశాంతి సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తోందని యనమల మండిపడ్డారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999